ఆయుర్వేద ఇంజెక్షన్లు
అఖిల భారత ఆయుర్వేదిక్ కాంగ్రెస్ వారిచే బంగారు పతకము లివ్వబడినవి.
వివరములకు వ్రాసి తెలిసికొనండి.
The Apollo Pharmaceutical Works Ltd.,
Pratapganj, Baroda.

ఆంధ్రపత్రిక

ప్రశస్తమైన
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయమైన 200 రకముల ఆయుర్వేదౌషధములు, పేటెంటు మందులు ఎల్లప్పుడు నూ వద్దను, మా ఏజంట్లు అందరివద్దను సిద్ధముగ నుండును.
కేట్లాగు, సలహాఉచితము. ఏజంట్లు కావలెను.
డా॥ లక్ష్మీపతుల సుబ్రహ్మణ్యశాస్త్రి. A.V.A.C
రామకృష్ణా ఆయుర్వేద ఫార్మసి,
సుందరీనగరం . బెజవాడ:

The Andhra Patrika, Madras. { Regd No. M. 1118 Vol. 34 No 229 WEDNESDAY 10th DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పాలస్తీనా: నిష్క్రమణకు బ్రిటన్, ఆక్రమణకు అరబ్ దేశాల సన్నాహాలు

అమెరికన్ నౌకపై ఇండొనీసియా రాజీ సంప్రతింపులు

భద్రతా మండలి ఉపసంఘ అధ్వర్యాన ఉభయపక్ష ప్రతినిధుల సమావేశం

బటేవియా, డిసెంబరు 8: ఇండొనీసియా వివాద పరిష్కారానికి డచ్ ఇండొనీసియను ప్రతినిధులు ఈరోజున ఇక్కడ ఒక అమెరికను నౌకపై సమావేశమైనారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఏర్పాటుచేసిన త్రైరాజ్య మధ్యవర్తిసంఘం సభ్యులు ఈ సమావేశానికి అధ్వర్యం వహించారు. సుహృద్భావంతో, సహకారవాంఛతో అందరూ వ్యవహరించాలని సమావేశంలో పాల్గొంటున్న మూడు పక్షముల ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. డచ్, ఇండొనీసియన్ ప్రతినిధివర్గమునకు చెందినవారూ, త్రైరాజ్య మధ్యవర్తి సంఘం సంయుక్త కార్యవర్గముగ రేపు ఉదయము సమావేశమౌతారు.

ఈ సమావేశం అతిగురుతరమైన బాధ్యతను నిర్వహింపవలసి యున్నదని అధ్యక్షత వహించిన బెల్జియన్ ప్రతినిధి హెచ్చరించెను. ఆస్ట్రేలియా ప్రతినిధి ఆర్. సి. కిర్బీ, భద్రతామండలి కొన్ని అవధులను మాత్రమే అధిగమింప కలిగిందనీ, ఇంకా చాలా క్లిష్టసమస్యలు ముందే ఉన్నవనీ అన్నారు. అమెరికా ప్రతినిధి ఫ్రాంక్ గ్రాహంగారు మాట్లాడుతూ ఇండొనీసియాలో జరుగుతున్న పోరాటాన్ని విరమింపచేసి, శాంతికి ఆయువుపట్టుగా ఇండొనీసియాను తయారుచేయుటకే తాము కృషిచేయ గోరుచున్నామని ప్రకటించిరి.

డచ్ ప్రతినిధి అబ్దుల్ కాదర్ స్వతంత్ర ఐక్య ఇండొనీసియా రాజ్యముల నేర్పాటు చేయుటే తమ ప్రభుత్వసంకల్పమని చెప్పిరి.

ఇండొనీసియను రిపబ్లికను ప్రధాని డా॥ అమీర్ షారఫుద్దీన్ లోగడ రాజీకి ప్రయత్నించిన బ్రిటిషు ప్రతినిధుల ప్రశంసించిరి.

వీరి ప్రసంగములు పూర్తికాగానే సమావేశం వాయిదాపడింది.

ఆస్ట్రేలియా ప్రధాని జోసెఫ్ చిఫ్లే త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలో ఆస్ట్రేలియా ప్రతినిధిగాఉన్న కిర్బీగారిని అర్జంటుగా రమ్మని కబురుపంపారు. అయితే ఈ పిలుపుకూ ఇండొనీసియా సమస్యా పరిష్కార ప్రయత్నాలకూ ఏమీ సంబంధంలేదని అంటున్నారు.

కాశ్మీర్ యుద్ధగమనం

దుండగీళ్ల హతం

జమ్మూ, డిసెంబరు 8: కాశ్మీర్ మహారాజా సర్ హరిసింగ్, కాశ్మీర్‌లో భారతసేనలను నడుపుతున్న జనరల్ కుల్వంత్ సింగ్‌ను వెంటబెట్టుకొని నౌషేరా ఝుంగర్ యుద్ధరంగాలలోని మన పురోగమన దళాలను పర్యవేక్షించి వచ్చారు.

గడచిన 24 గంటలలోనూ ఈవైపు యుద్ధరంగంలో సంరంభం ఏమీలేదు. సాయుధ పఠాన్లు గుజరాట్ జిల్లాలోని పూంచ్ పట్టణంపై తమ

గంటల పంచాంగం

సర్వజిత్ నం॥ కార్తిక బ॥ త్రయో॥ 1947 నం॥ డిసెం॥ 10 బుధవారం

బు॥ త్రయోదశి ప॥ 4-1 విశా॥ రా॥ 9-34 వర్జ్యం రా॥ 1-50 ల॥ 3-32 దు.

బ॥ చతుర్దశి డిసెం॥ 11 గురువారం

సు॥ చంద్రో॥ రా॥ 5-1 అస్త॥ రా॥ 11-10 వర్జ్యం తె॥ 5-14 ల.

ఆంధ్రపత్రిక

సర్వజిత్ నం॥ కార్తిక బ॥ త్రయో॥

బుధవారము

పంచదార కంట్రోలు

భారతప్రభుత్వము ఆహారవస్తువులపై కంట్రోలును రద్దు చేయు విషయమున అవలంబించిన వైఖరి అతి విపరీతముగ నున్నది. ఫలానా తేదీ అని నిర్ణయించకపోయినప్పటికి పంచదారపైన కంట్రోలును తొలగించదలచితిమని గత మాసము 20న ఆహారమంత్రి డా॥ రాజేంద్రప్రసాద్ కేంద్ర శాసనసభయందు తెలిపెను. ఈనెల 10 వ తేదీన ఏ సంగతీ తెలియ చేయబడునని తరువాత వెలువడిన ప్రభుత్వ ప్రకటనలు వెల్లడిచేసినవి. ఆహారవస్తువుల విషయము సత్వరపడి ఎట్టి నిర్ణయములకు రామని, కంట్రోలును రద్దుచేయుటనుగూర్చి ఇంకా ఎట్టి నిర్ణయమునకు రాలేదని మంగళవారము నాడు (ఈనెల రెండవ తేదీ) డా॥ రాజేంద్ర ప్రసాద్ గారు బొంబాయిలో తెలిపిరి. కాని ఆ మరునాడే (బుధవారం) ఆహారమంత్రే ఈ నెల 8 న ప్రభుత్వ నిర్ణయము ప్రకటింపబడునని పత్రికా ప్రతినిధుల సమావేశములో చెప్పిరి. అయితే అసాధారణపరిస్థితు లేర్పడిన ప్రజలకు ఇబ్బంది కలుగకుండ ఏర్పాటు చేయబడునని తెలిపిరి. అంతేగాక ధరలు విపరీతముగ పెరిగిపోయిన తిరిగి కంట్రోలు అమలుజరుపబడునని రి.

దేశములో తగిన సరకు లేకపోవుటవల్లనే పంపకములు సరిగ జరుగక, ధర హెచ్చిపోవుట తటస్థించినది. వాటిని అదుపులో నుంచుటకే ప్రభుత్వము కంట్రోలును అమలుజరిపినది. దేశములో ఉత్పత్తిని బట్టి, రాగల దిగుమతులను బట్టి, కంట్రోలును రద్దు చేయవచ్చునా, చేసిన ధరలు పెరిగిపోవా అను అంశము ప్రభుత్వమునకు తెలియవలసియున్నది. అలా తెలిసికొనిన పిమ్మటనే కంట్రోలుకు అనుకూలముగ గాని, ప్రతికూలముగా గాని నిర్ణయము చేయవలసి యున్నది. అంతేకాని, ముందుగ రద్దుచేసి, దాని ఫలితముగా ధరలు పెరిగిన అప్పుడు తిరిగి కంట్రోలు జరిపిన ప్రమాద పరిస్థితి ఏర్పడ గలదు. ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావలసి యుండును.

భారతప్రభుత్వము ఈ అంశమును గుర్తించి ఆలోచించినట్లు లేదు. ఏకారణమునకనో కంట్రోలును రద్దుచేయవలెనను నిర్ణయమును సత్వరముగ అమలు జరుపుటకే వారు ఆదుర్దాపడినట్లున్నది. అందువల్లనే రాబోలు 10 వ తేదీని తెలుపదలచిన నిర్ణయమును 8 వ తేదీకి మార్చి, పంచదారపైన అన్నివిధముల కంట్రోలును తొలగించుచూ ప్రకటించి, దాని ఫలితము పంచదార విషయమున వచ్చిన సంక్షోభము. వస్తువుల ధరనిర్ణయబోర్డుకు మొన్నటి వరకు అధ్యక్షుడుగ నున్న ఎ. డి. గోర్వాలాగారు చెప్పినట్లు, కంట్రోలు తొలగవలెనని చెప్పిన వారికి ఇది గుణపాఠముగ నుండగలదు. అనేక ప్రాంతములందు పంచదార మణుగు 1 కి రు 50/- లకు పెరిగినది. ఢిల్లీలో రు 56/- లు చొప్పున అమ్ముచున్నదను విషయము తెలియునా అని పండిత హృదయనాథ కుంజ్రూ సోమవారమునాడు అధినివేశ శాసనసభలో ఆహారశాఖసభ్యుని ప్రశ్నించిరి. తమకు తెలియదని ఫ్యాక్టరీవద్ద ధర రు 20-14-0 అని తెలిపిరి. పంచదారధర పెరుగుటకే కంట్రోలును తొలగించిరా అని శ్రీ కుంజ్రూ గారడుగుట చమత్కారముగ నున్నప్పటికి ఫలితముమాత్ర మదేవిధముగ నున్నది. పంచదారవర్తకుల సిండికేటు బీహారు సంయుక్త రాష్ట్రములుకలిసి మణుగు రు. 35-7-0 కు ఫ్యాక్టరీ వద్ద అమ్ముటకు ఒప్పందము చేసికొనిరి. రు 34/- చొప్పున అమ్మినప్పటికి వినియోగదారుకు రు. 41/- కు లభించిన అదృష్టమే నని శ్రీ గోర్వాలాగారు అభిప్రాయపడుచున్నారు. పంచదార ఫ్యాక్టరీల పేరులు ముందుగనే పెరిగినవి. ఈ పెరుగుదల కంట్రోలును రద్దుచేయుదురని తెలిసిముందుగనే ప్రారంభమైనది.

ఇపుడు భారత ప్రభుత్వము దానికి ప్రతీకారముగ ఈ నెల 8 వ తేదీన వర్తకులవద్ద నున్న సరకును వశపరచుకొనుటకు ఆర్డరును జారి చేసినది. ధరలు పెరిగిపోయిన కంట్రోలును తిరిగి అమలుజరుపుదుమని శ్రీ రాజేంద్ర ప్రసాద్ గారుసూచించినదానికిఇది నాందిఏమో తెలియదు. అది వారి అస్పష్ట వైఖరికే నిదర్శనము కాగలదు. ఒక పర్యాయము రద్దు చేసిన కంట్రోలును తిరిగి అమలుజరుప సామాన్యమైన పనికాదు. సరకును వశముచేసికొనినప్పటికి ప్రభుత్వమునకు పంపక సదుపాయములు లేనపుడు ప్రయోజనము నున్న. సరకును రాష్ట్రప్రభుత్వములకు పప్పగించి పంపకభారము వారికి వదలివేసెదరేమో? అలా పంపుటకు కూడ నిలువయున్న సరకు సవ్యముగా తెలుపబడునను హామీ ఏమియున్నది. కొన్నిరాష్ట్రములలో ఈ నెల ఒకటవతేదీనుండి పంచదారపై కంట్రోలు రద్దుచేయబడినది. అంతేకాక కంట్రోలు రద్దుకు, సరకు వశపరచవలసిన ఆర్డరుకు మధ్య ఒకరోజు ఖాళీయున్నది. ఈ వ్యవధిలో ఏమైన జరిగి యుండవచ్చును. అసలు పంపకధర నిర్ణయ బాధ్యత, రాష్ట్రప్రభుత్వముల కిచ్చిన అది ఏకముఖముగా నడువజాలదు. ఒకరాష్ట్రములో హెచ్చుధర లభ్యమైన అక్కడికే ఎగుమతి చేయుటకు ఆస రాకమానదు. కాబట్టి కంట్రోలు విధానమంతయు కేంద్రప్రభుత్వ యాజమాన్యమునే యుండవలెను.

అసలు కంట్రోలు రద్దుచేయుటకు గల కారణమును ప్రభుత్వ మింతవరకు తెలియచేయలేదు. ఆ పద్ధతి విసలమైనందువల్లనే ఇందు కుపక్రమించినకొద్దీ అనుకొనవలసియున్నది. అంతేకాని గాంధిజీ కోరిక ననుసరించిరాము. ఆయన మాసవ నైతికాధ్యిత్వపై విశ్వాసముంచి కంట్రోలు కూడదనుచున్నాడు. ప్రభుత్వము ఆ విధముగ అనుకొనుటకు వీలు లేదు. వారికి దేశములో గల సరకు, దిగుమతులవల్ల రావలసిన సరకు తెలియును. అదిచాలినంతగ లేదనికూడవారికి తెలియును. అందువల్ల కంట్రోలునిప్రయోజనమైన, అది అమలుజరుపుటయందే లోపమున్నదిగాని విధానము నందు తప్పున్నదని దానిని రద్దుచేయుట సంస్తవనీయము కాదు. అంతమాత్రముచేత ప్రజాసహకారము ఎక్కువ లభించునని విశ్వసించుట పొరపాటు. కాబట్టి వస్తులోపమున్నంతకాలము కంట్రోలు తప్పనిసరిగ ఉండితీరవలెను. వాటిని శీఘ్రముగ రద్దుచేయుదు మనుటకూడ శ్రేయస్కరముకాదు. అందువల్ల ధర పెరుగునని నిలువచేయుటకు ఆశ ఎక్కువై సేకరణ కష్టసాధ్యమగును. కంట్రోలు యొక్క ప్రయోజనము లోటు ప్రాంతములవారికి ఎక్కువ తెలియునుగాని, మిగులు ప్రాంతముల వారికి తెలియదు.

"భారత విదేశాంగ విధానాన్నే బర్మాకూడా అనుసరించాలి"

బర్మాపత్రిక సలహా

రంగూన్, డిసెంబర్ 8: భారతదేశ ప్రధాని పండిత పండిత జవహర్లాల్ నెహ్రూగారు గత వారాంతమున నిర్వచించిన భారత విదేశాంగ విధానమును బర్మా అనుకరించదగును' అని పేరు ప్రతిష్ఠలుగల బర్మా దైనికపత్రిక 'న్యూలైట్ ఆఫ్ బర్మా' నేడు వ్రాసినది. పండిత నెహ్రూగారి వ్యక్తిగతమగు దృక్పథమును పత్రిక ప్రశంసించి యిట్లువ్రాసెను:

"పండిత నెహ్రూగారికి సామ్రాజ్య తత్వమన్న అసహ్యము. పెట్టుబడిదారీ విధానమును నిర్మూలముగావింప ఆయన పూనుకొనియున్నాడు. మానవ సమానత్వమునకై ఆయన కృషిచేయుచున్నాడు. భారతదేశమును పున్నిర్మించుటలో ఇంగ్లండు అమెరికాల పద్ధతుల నవలంబించుట కంటె సోవియటు పద్ధతుల నవలంబించుట ఆయన కెక్కువ యిష్టమైనప్పటికి, ఆయన రష్యావారి విదేశాంగ విధానముతో ఏకీభవించుట లేదు. నెహ్రూ నాయకత్వమున నడుచుచున్న భారతదేశము బర్మాకును, ఆసియాదేశములన్నిటికిని సహాయము చేయును. వానితో సహకరించును."

ఈజిప్టు స్టర్లింగ్ నిల్వలు

కెయిరోలో సమాలోచనలు

కెయిరో, డిసెంబరు 8: ఈజిప్టు స్టర్లింగ్ నిల్వల విషయమై రేపు ప్రారంభము కానున్న సంభాషణలకు కార్యక్రమపట్టిక తయారుచేయ బ్రిటిష్ ఈజిప్టు ప్రతినిధులు నేడిచ్చట సమావేశమైరి. ఈ సంవత్సరాంతమున సమాప్తము గ చున్న ఒడంబడిక స్థానే క్రొత్త ఒడంబడిక చేసికొనుట ఈ సంభాషణల ఉద్దేశ్యమై యున్నది. 1948 సం॥లో లేదా 1948 సం॥ము మొదటిఆరునెలలలో ఈజిప్టు స్టర్లింగ్ నిల్వలను విడువలచేయుటను గూర్చియు, ఈకాలములోనే ప్రస్తుత స్టర్లింగ్ ఆదాయ మార్పిడివల్ల లభ్యము కాగల డాలర్ల మొత్తముగూర్చియు సంభాషణలు జరుగును. (అ. ప్రె.)

ఉద్యోగంస్వీకరించే ఉద్దేశ్యము సర్. సి. పికిలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 8: సర్. సి. పి. రామస్వామిఅయ్యర్ గారు రేపు ఉదయం బొంబాయికి బయలుదేరి వెళ్లుచున్నారు. అచ్చటినుండి ఉదకమండలము వెళ్లెదరు. జనవరి 17 తేదీన ఆయన సాంఘ్రాన్సిస్కోకు బయలుదేరి వెళ్ళవలెనని ఆశించుచున్నారు. జనవరిలో అమెరికాలోని మధ్య అమెరికా, ద. అమెరికాలలో పర్యటింపతలను ఉద్దేశించుచుండెనని సర్ రామస్వామిఅయ్యరుగారు చెప్పిరి.

ఢిల్లీలో ఆయన మహాత్మాగాంధి లార్డు మౌంటుబాటను పండితనెహ్రూగారలతో మాట్లాడెను.

అనధికార రీత్యాతాను అమెరికా వెళ్లుచుండెనని రాజకీయులతో దానికట్టి సంబంధము లేదని ఆయన చెప్పెను. ప్రపంచ రాజ్యలక్ష్మి విషయమునను, అంతర్జాతీయ రంగమునను ప్రస్తుత భారత రాజనీతిని అవలంబించుచున్న విధానముతో యెవ్వరికి యెట్టి భేదాభిప్రాయము వుండదని ఆయన నిస్సంశయముగా చెప్పెను. నేను అధికార పదవిలో ప్రవేశించు ప్రమేయమేమియు లేదని ఎప్పుడుచేయగోరుచున్నాను' అని ఆయన పత్రికా న్యాయమను ఊహాగానమును పురస్కరించుకొని చెప్పెను.

కంట్రోళ్లు ప్రజాస్వేచ్ఛకు ప్రతిబంధకాలు

గాంధీజీ ఉపన్యాసం

న్యూఢిల్లీ, డిశంబర్ 8: సోమవారం గాంధీజీ మౌనంగా ఉంటారు. కనుక ఈ కింది లిఖితోపన్యాసం ప్రార్థనాసమావేశంలో చదివారు:-

"పంచదారమీద కంట్రోలు పోయినది. మిగిలినవాటిమీద కంట్రోలుకూడా అదే విధంగా పోగలవు. కంట్రోలు తీసివేయటంలో ఉద్దేశం ధరలను ఒక్కసారిగా తగ్గించటంకాదు. దేశజీవితాన్ని తిరిగి సహజస్థితికి తీసుకునిరావటమే. తలపై రుద్దబడిన నిర్బంధాలు ఎప్పటికైనా హానికరమే. అందులోను ఇంత అపార జనసంఖ్యకల మనదేశంలో అది మరీ హానికరం. ఈ విషయంలో ఇండియా పాకిస్థాన్‌లకు భేదమేమీ లేదు.

అప్పులనుచేయటం, వాటిని సవరించుకొనటం, మానవుల సహజధర్మం. ఎక్కడతప్పుచేసిపోతారో అని నిర్బంధాలూ, విధి నిర్దేశాలూ నియమిస్తే, వారికి సహజ సామర్థ్యం నశించి ఎల్లప్పుడు బకరిమీద ఆధారపడ వలసి వస్తుంది. ప్రజలను యథేచ్ఛగా వదిలివేసి వారు తప్పులు చేస్తు దిద్దుకుంటూ, పైకి రాగలరు. అది ఒక్కటే సహజమైన మార్గం. తమకేమి తిండి కావాలో, ఎట్లా పండించుకోవాలో వారికే వదిలివేసి, ప్రభుత్వం చిన్న రైతులు లాభపడేటట్లూ, చూడాలి. మిల్లు యజమానులూ, దళారులూ తమకు లొంగి పనిచేసేటట్లు ప్రభుత్వం చూడాలి.

మత వైషమ్యం

సింధులో హత్యాకాండ తగ్గిపోయినది. కాని హిందువుల ఆత్మగౌరవం చంపబడుతున్నదని వార్తలు వస్తున్నవి. ఈ విధంగా చేయటం, వారిని అంగుళం అంగుళం నరికి చంపటమే కాక, వారి ఆత్మను కూడ చంపినట్లవుతుంది.

పాలస్తీనా నుండి బ్రిటిష్ నిష్క్రమణ

(1-వ పేజీ తరువాయి)

తెలిసినదని రాయిటర్ విలేఖరి వ్రాయుచున్నాడు.

ఇప్పటి ఏర్పాటు ప్రకారము బ్రిటన్ పాలస్తీనాపై తనకుగల ప్రాజాపత్యమును మే 16 వ తేదీన వదలుకొనగలదు. ఆ తేదీకి ఆరుమాసములు ముందుగనే పాలస్తీనాలోని యూదు, ఆరబ్ కీలక ప్రాంతములను ఖాళీచేయ నిశ్చయించుకొనుటకు ప్రస్తుత అసాధారణ పరిస్థితులు జాతీయావసములనే రాజకీయ పరికరములు కారణములగ పేర్కొనుచున్నారు.

డిసెంబరు 15 వ తేదీన బ్రిటిషుసేనల ఉపసంహారము జరుగుటతో టెల్ అవీవ్-జాఫా రహదారినీ ఇప్పటికే తీవ్రంగా జరుగుతున్న యూదు ఆరబ్ సంఘర్షణలు మరింత తీవ్రం కాగలవు. బ్రిటిషుసిబ్బంది మణికై నల్లసముద్రం రేవుపట్నమైన కాన్స్టాంజాలో దాదాపు 8000 మంది యూదులతో ఉన్న రెండు నౌకలు పాలస్తీనాకు బయల్దేరి పోగలవు. ఇలాంటి అశాస్త్రీయమైన, చట్టవిరుద్ధమైన యూదులవలసతో తమకు ఎలాంటి ప్రమేయమూ లేకుండా చేసుకొనడానికే బ్రిటిషు అధికారులు మరోవారంలో ఈ కీలకప్రాంతాలనుండి తరలిపోవుటకు తీర్మానించుకున్నట్లుకూడా తోస్తున్నది.

పాలస్తీనానుండి వెళ్లిపోవుటకు బ్రిటిషువారు సన్నద్ధమగుచుండగా, మధ్యప్రాచ్యంలోని ఆరబు రాజ్యాలు బ్రిటిషువారు ఖాళీచేసిన స్థానాలను ఆక్రమించుటకు ఆయత్తమగుచున్నవి. ఆరబ్ లీగు కార్యవర్గం సోమవారం కైరోలో సమావేశమై గత పర్యాయము లెబనాన్‌లో సమావేశమై చేసిన నిర్ణయములను లక్షణము అనుసరింపుటకు తీసుకొనవలసిన చర్యలను దీర్ఘముగ చర్చించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశానికి లెబనాన్ ప్రధాని ఆర్. యన్. బేగారు అధ్యక్షతవహించిరి. కార్యవర్గ సమావేశం రేపు కూడా జరుగుతుంది. రేపటి సమావేశానంతరం నిర్ణయాలను విశదముచేయును ఒక అధికారప్రకటన వెలువడగలదు.

బ్రిటిషు నిష్క్రమణ సందర్భమున, పాలస్తీనా సరిహద్దున ఉన్నట్టి ఆరబ్ రాజ్యాలు ఈజిప్టు, ట్రాన్స్‌జోర్డాన్, సిరియా, లెబనాన్‌లు, యమెన్ వాటి సరిహద్దున సైనిక బందోబస్తు చేయవలెనని లెబనాన్ సమావేశంలో నిర్ణయమైంది. పాలస్తీనాలోని 'ఆరబ్బుల స్వరక్షణకు అవసరమైన ఆర్థిక, ఆయుధసహాయము చేయవలెనని, ప్రతి ఆరబు రాజ్యము పాలస్తీనా ఆరబ్బులకు కొంతనిధి ప్రత్యేకము ఏర్పాటుచేయవలెనని కూడ ఈసమావేశము తీర్మానించినది.

కైరో సమావేశంలో పాల్గొంటున్న జెరూసలెం గ్రాండ్ ముఫ్తీ హాజీ అమీన్ ఎల్ హుస్సేనీ పత్రికా విలేఖరులతో పాలస్తీనాసరించి ముచ్చటించుచు ఇలా అన్నారు: "మాటలు చిత్తశుద్ధితో కూడినవి. మా మటుకు మేము వొరనుండి కత్తిదూసి నిలబడేదము. మాటలను ఇతరులకు వదలివేసినాము."

కైరోసమావేశం జరుగుచున్న భవనం ఆవరణలోకి పత్రికా విలేఖరులను గాని ఫోటోగ్రాఫరులనుగాని రానిచ్చుట లేదు. ఈజిప్టుప్రభుత్వ విదేశాంగ కార్యాలయ భవనంలో ఈ సమావేశం అతి రహస్యముగా జరుగుచున్నది. ఈభవనముచుట్టు తీవ్రంగ పోలీసు సైనిక బందోబస్తు ఏర్పాటుచేసినారు.

ఆరబ్బు లీగు కార్యవర్గం కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అజాంపాషా బేగారు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పాలస్తీనాను విభజించుటకు ఐక్యరాజ్యసమితికి హక్కుగాని అధికారంగానిలేదని ఈసమావేశం తీర్మానింపవచ్చును.

జెరూసలెం గ్రాండ్ ముఫ్తీ కైరో నుండి లెబనాన్‌కు పోవుటకు పూర్వం ఈజిప్టు రాజు ఫరూక్‌ను కలుసుకుంటారని తెలుసున్నది. లెబనాన్‌లో పాలస్తీనా విముక్తి కేంద్ర కార్యాలయమును ఏర్పాటుచేసినట్లు కైరోలో తెలియవచ్చినది. గ్రాండ్ ముఫ్తీ కైరో సమావేశం ముగియడంతోటే లెబనాన్‌కే ప్రయాణమై వెళ్లెదరని తెలుస్తున్నది.

డెమాస్కస్‌నుండి వచ్చిన వార్తలను బట్టి పాలస్తీనా విభజన ప్రతిఘటన కార్యక్రమమును కొనసాగించుటకు పాలస్తీనాప్రభుత్వమొకటి ఏర్పడినట్లు తెలుస్తున్నది. ఈప్రభుత్వ కార్యస్థానము లెబనాన్‌లో ఏర్పాటుచేయబడును. పాలస్తీనాసంరక్షకదళం పాలస్తీనా చేరినదనీ, ఆరబులీగ్ కౌన్సిల్ ఆదేశముల నిరీక్షిస్తున్నదని "పాలస్తీనా విముక్తసంఘం" అధికారి ఒకరు ప్రకటించారు. ఇప్పటికి పాలస్తీనా ఆరబ్బుల సహాయార్థం ఒక కోటి పౌనులు వసూలైనట్లు కూడా ఇతను ప్రకటించారు.

పాలస్తీనా విభజనను ప్రతిఘటిస్తున్న ఆరబు రాజ్యాలతో సహకరించవల సిందని తమ ప్రభుత్వమును ఆదేశించుచు ఈజిప్టు సెనేట్‌సభ ఒక తీర్మానంచేసినది.

మధ్యధరాసముద్రంలోకి ప్రవేశాన్ని సంపాదించడానికీ, మధ్యప్రాచ్యంలో ఒక సైనిక స్థావరాన్ని ఏర్పాటుచేసుకోవడానికి రష్యా, పాలస్తీనా విభజనను బలపరిచినదనీ లండన్‌లో నాదీ అరేబియారాయబారిగా వుంటున్న షేక్ హఫీజ్ వహబు న్యూయార్కునుండి ఒక ప్రకటన చేశారు. గ్రీస్‌లో రష్యా ఆటలు సాగలేదనీ అందువల్ల రష్యనులు తమ దృష్టిని పాలస్తీనాపై మరల్చారనీ ఈయన అన్నాడు. రష్యన్‌లు పాలస్తీనాలో ఎలా ప్రవేశించగలరని ఒక విలేఖరి ప్రశ్నించగా నాకు తెలియదు. రష్యనులనే ఆప్రశ్న వేయండి" అని సమాధానం చెప్పారు. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైసల్ యువరాజు ఆరబులీగ్ ప్రస్తుత సమావేశం పూర్తికాగానే ఆరబ్ రాజ్యాలు ఐక్యరాజ్యసమితిలో ఉండేదీ లేనిదీ తెలిసిపోతుందని ప్రకటించారు.

పాలస్తీనాలో దౌర్జన్య చర్యలు

జెరూసలెం, డిసెంబరు 9: టెల్‌అవీవ్ పైజరిగిన ఆరబ్ దాడి ఫలితంగా నలుగురు యూదులు గాయపడినారనీ, మూడు పాకలు అంటుకున్నవనీ తెలుస్తున్నది. నిన్నను పాలస్తీనా అల్లరులలో 9 మంది యూదులు, అయిదుగురు అరబ్బులు, ఇద్దరు బ్రిటిష్‌వారు మరణించినారు. కిందటి రెండురోజుల సంక్షోభం ఫలితంగా 90 మంది మరణించినట్లు తెలిసింది.

టెల్‌అవీవ్ నగరంలో ఆరబ్ దౌర్జన్య చర్యలకు గురికాగల ప్రాంతాలనుండి యూదులు స్త్రీలు, పిల్లలు కార్లు, లారీలు ఎక్కి పారిపోతున్నారు. ఇదేవిధంగా నతాన్యాకోస్తాప్రాంతంనుండి ఆరబ్బులు శతసహస్రంగా ఆరబ్ ప్రాంతాలకు పారిపోతున్నారు.

సిరియా, పాకిస్థానాలలో ఉంటున్న యూదులను ఆరబ్ పక్షపాతులైన ముస్లింలు చంపివేస్తున్నారని ప్రపంచ యూదు కాంగ్రెస్ డైరెక్టరు డాక్టర్ రాబర్ట్ యన్. మార్కస్ నేడొక ప్రకటన చేశాడు.

వచ్చే 10 సంవత్సరాల్లోనూ అధమం 10 లక్షల మంది యూదులకు పాలస్తీనాలో ప్రవేశం ఇవ్వబడుతుందనియూదు ఏజన్సీ ప్రకటించింది.

నెహ్రూ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

చేయడానికి పాటుపడాలని, నెహ్రూ అన్నాడు. సెప్టెంబర్‌లో మిలిటరీ ఇవాక్యుయేషన్ సంస్థ జన్మించింది లగాయతూ ఇంతవరకూ అది అపారమైన సేవచేసిందని సర్దార్ బలదేవ్ సింగ్ అన్నాడు. గోపాల స్వామి అయ్యంగార్, జనరల్ సర్ రాజ్ లాఖార్జ్, మేజర్ జనరల్ తిమ్మయ్య, సర్దార్ సంపూర్ణ సింగ్, కె ఎల్. పంజాబీ ఆర్ బి. సాగునాథ్, హెచ్. ఎ. ఎల్. అయ్యంగార్, హెచ్. ఎస్ పటేలు మెహర్‌చంద్ ఖన్నా ప్రభృతులు ఈ పిందు హాజరైనారు.

పాలస్తీనా విషయంలో బ్రిటన్ అమెరికాల కపటనాటకం?

ఒక టర్కిష్ యాత్రికుని అభిప్రాయం

కరాచీ, డిసెంబరు 8: ఒక సుప్రసిద్ధ టర్కిష్ యాత్రికుడు ప్రస్తుతం కరాచీకి వచ్చి వున్నాడు. పాలస్తీనా విభజనను బలపరుస్తు ఐక్యరాజ్యసమితి ఇటీవలచేసిన నిర్ణయంలోవున్న అంతర్యాన్ని గురించి పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ ఈ యాత్రికుడు ఇలా తెలియజేశాడు: "రష్యాను ఇరకాటంలో పెట్టడానికి అమెరికా బ్రిటనులు వేస్తున్న రాజకీయపు ఎత్తులో పాలస్తీనా విభజనను ఐక్యరాజ్యసమితి బలపరిచేటట్లు చేయడం ఒకభాగమే. పాలస్తీనా సమస్యను ఆధారంగా పెట్టుకొని బ్రిటన్ అమెరికాలు పెద్దనాటకాన్నే ఆడుతున్నవి. ఈ నాటకం ఇకముందు ఏవిధంగా పరిణమిస్తుందంటే, అమెరికాలోనే కొంతమంది పాలస్తీనా విభజనకూడదనే ప్రచారాన్ని ప్రారంభించి, అమెరికన్ ప్రభుత్వవైఖరిపట్ల తమ ఆక్షేపణ తెలుపుతారు. అంతట అమెరికా ప్రభుత్వంకూడా తన పాతవాదనను కట్టిపెట్టి పాలస్తీనా విభజన వాంఛనీయమైనదికాదని పర్యవసానంగా దృక్పథాన్ని మార్చుకుంటుంది. ఏవిధంగానైనా అమెరికాతో ఇప్పటున్న యుద్ధానికి దిగడం మంచిదనికాదని చూస్తున్న సోవియెట్ రష్యా పాలస్తీనా విభజన జరిగితీరవలసిందేనని పట్టుదల చూపుతుంది. ఆ పరిస్థితిలో రష్యాకు, మధ్యప్రాచ్యంలోని ఇస్లాం రాజ్యాలకు మధ్య యుద్ధం అనివార్యమవుతుంది. అపుడు బ్రిటన్, అమెరికాలు మధ్యప్రాచ్య రాజ్యాలఅండన నిలవడం తటస్థిస్తుంది. ఈ సంఘర్షణలో ప్రధాని నెహ్రూ ఇటీవల వివరించినట్లుగా ఇండియాప్రభుత్వం తటస్థంగానే వుండవచ్చు; అవసర పరిస్థితి ఏర్పడితేనే తప్ప ఇండియా ఏపక్షాన్ని బలపరచడమంటూ జరగదు. మొత్తంమీద అమెరికా అతి చాకచక్యంతో రష్యాను అతి వివాదగ్రస్తమైన సమస్యలోకి దాదాపు పూర్తిగా దించలిగినదనే చెప్పవచ్చు. ఈ సోవియెట్ రష్యా ఏటంబాంబును తయారు చేయకముందే దానితో యుద్ధానికి దిగాలన్నది, అమెరికా వేస్తున్న ఎత్తు;"

రష్యా కొంతకాలవధిని సంపాదించాలని చూస్తున్నదనీ, అందువల్లనే ఇప్పటిలో బ్రిటను అమెరికాలతో యుద్ధానికి దిగడానికి సుముఖంగా లేదనీ కూడా ఈ యాత్రికుడు చెబుతున్నాడు. ఐతే, ఏవిధంగానైనా రష్యాకు ఈవ్యవధి లభ్యంకాకుండా జేయాలని అమెరికా చూస్తున్నదట. సోవియెట్ రష్యాకుకూడా ఏటంబాంబు వున్నమాట నిజమే అయితే అమెరికావేస్తున్న ఈ ఎత్తుగడలో మార్పు సంభవమని ఇతడి అభిప్రాయం.

(ఓరియెంట్ ప్రెస్)

యన్. జి. ఓ. లపై తీవ్రచర్య

డిశంబరు 15 నుంచి జరుగు సమ్మెపట్ల ప్రభుత్వవైఖరి

చెన్నపురి, డిశంబర్ 9: చెన్నరాష్ట్ర యన్. జి. ఓ. లు డిశంబర్ 15 నుంచి సమ్మెచేయ నిశ్చయించిరి. సమ్మెకారులపై తీవ్రచర్యలను తీసికొనుటకు నిన్న రాత్రి జరిగిన మంత్రివర్గ సమావేశములో నిశ్చయింపబడినది.

కాఫీగింజలసప్లయి

మదరాసుకు నవంబరునాసంలో 73 టన్నులకాఫీగింజలు వచ్చినవి, డిశంబరు కోటాయినెల 20 వతేదీలోగా అందవచ్చును. మదరాసుకు ఒక మాసానికి సాధారణము 150 టన్నుల కాఫీగింజలు కావలసి యున్నది.

రామానందతీర్థ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

వ్యాలు తెగతెంపులు చేసుకొన్న పరిటాల జాగీరుగ్రామాల స్వతంత్ర పంచాయతీ రాజ్య అధ్యక్షులు, సభ్యులూ గత శనివారం సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారిని కలుసుకొని సంగతిసందర్భాలు తెలియచేశారు.

బొగ్గుగనులలో మరణాలు

కొత్తగూడెం, డిసెంబరు 6: సింగరేణి బొగ్గుగనులలోని జ్లీ పిట్ బొగ్గు మైదానంలో నలుగురూ, రామవరం బావులలో ఇద్దరూ కార్మికులు నవంబరు 29 న భూగర్భంలోనే పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయారని వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి. చలపతిరావుగారు వ్రాస్తున్నారు.

మరంగల్లుజిల్లా బయ్యారతాలూకాలోని బాణాపురం, గంగారెడ్డి మొదలు గ్రామాలకు చెందిన గ్రామాధ్యక్షులు, నిజాం ప్రభుత్వపునిరంకుశ తమ ఉద్యోగాలకు రాజీనామాలిచ్చారు.

బుచ్చింపేట కాల్పులు

శాసనసభలో డా॥ సుబ్బరాయన్ ప్రకటన

చెన్నపురి, డిసెంబరు 9: నందిగూడెం ఎస్టేటు, బుచ్చింపేటలో జరిగిన పోలీసు కాల్పులపై శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు నేటిఉదయం శాసనసభలో పోలీసుమంత్రిగారి అభిప్రాయము నడిగిరి. ఈ విషయమై తొలుత ప్రశ్నను పంపితిమనియు, అంత ముఖ్యమైన ప్రశ్నకూడా ఇంతకరకు కార్యక్రమములో పెట్టబడలేదనియూ శ్రీ సత్యనారాయణగా రనిరి. పోలీసు కాల్పుల ఫలితముగా 5 గురు మరణించిరనియు, ఇర్వురు ప్రమాదావస్థలో నున్నారనియు, ప్రజాప్రభుత్వములో కూడా ఇట్టి ఘాతుకచర్యలు జరుగుట ప్రజలకు విచారమును, ఆశ్చర్యమును కల్గించుచున్నదని శ్రీ సత్యనారాయణగా రనిరి.

డా॥ సుబ్బరాయన్ గారు సమాధానము చెప్పుచూ, నందిగూడెం ఎస్టేట్ సంఘటన వివరములను పంపవలసినదిగా తాము అధికారులకు వ్రాసితిమనిరి. తమకు ఇంతవరకు జిల్లామేజస్ట్రేట్ పంపిన వివరములకు, అల్లూరి సత్యనారాయణ, బి. యన్. మూర్తిగారలు అందచేసిన వివరములకు తేడా కలదని డా॥ సుబ్బరాయన్ గారనిరి. ఇంతలో శ్రీ సత్యనారాయణగారు "అది సహజమే కదా" అనిరి. దానిపై డా॥ సుబ్బరాయన్ గారు కాస్త తీవ్రస్వరములో "డిస్ట్రిక్ట్ మేజస్ట్రేట్ విశ్వాసపాత్రుడనే మా నమ్మిక. ఆయనమీద నేరము మోపుట యనగా నామీద నేరము మోపుటే యగును. అట్టిందను భరించుటకుకూడా సిద్ధముగా నున్నాను" అనిరి. త్వరలో ఒక అనధికార విచారణసంఘమును నియమింపనున్నామనియు, దానిలో ఒక న్యాయశాఖోద్యోగిని, ఇద్దరు "నంగిగూడెంప్రాంతపు" భూమి తెలిసిన న్యాయవాదులనుకూడా వేయ నాలోచించుచున్నామని సుబ్బరాయన్ గా రనిరి.

జీతాలను పెంచవీలు లేదు

యన్. జి. ఓలకు ప్రధాని హెచ్చరిక

చెన్నపురి, డిశంబర్ 9: చెన్నరాష్ట్ర ప్రధాని, యన్. జి. ఓల సమ్మె నిర్ణయముపై ఈక్రింది ప్రకటన చేయుచున్నారు: ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులలో ఎన్. జి. ఓల జీతములను పెంచుటకు వీలులేకుండా ఉన్నది. కాని ఈమధ్య కరువు భత్యములను, ఇంటి అద్దెభత్యములను పెంచదలచితిమని ప్రభుత్వమువారు ప్రకటించిరి. ప్రభుత్వపు ఈ నిశ్చయము రాష్ట్రమంతటా వర్తించును.

ప్రభుత్వ కార్యాలయపు యన్. జి. ఓలు ఈ విషయమునే చర్చించి, సమ్మెను విరమించిరి. యన్. జి. ఓల సంఘపు అధ్యక్షుడు, కార్యదర్శితో డిశ్గ్లి6-12-4747 నాడు పి. డబ్ల్యు. డి మంత్రిని కలసియుండిరి. అప్పుడువారికి పరిస్థితులన్నియు విశదము చేయబడెను. కాని తిరిగి 15-12-నాడు సమ్మె చేసెదమని యన్. జి. ఓలు ప్రకటించుట ఆశ్చర్య

...నామపాదసాగరం

...లో ఆర్థికమంత్రి ప్రకటన

...పురి, డిసెంబరు 8: నేడు ఢిల్లీలో ... కౌన్సిల్ సమావేశమైనప్పుడు ... నారాయణస్వామి నాయుడుగారు ...ను అభినందించుచూ ప్రస్తుతపు ...టరీ బడ్జెట్టే పల్లె ప్రాంతాలలో ...ర్పాటు చేయబడినందుకు అవో... వృద్ధికి ఏర్పాట్లు చేయబడినం... ...తోషం వెలిబుచ్చిరి.

...ను ప్రత్యేక సాయుధ పోలీసు ... దళములపై ప్రయోగించడానికి ...దేశంలో శాంతిభద్రతల నిమిత్తం ...నాయుడుగారు చెప్పిరి.

...మ సు... శ్రీ వీరభద్రస్వామిగారు ...లలో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రభు... ...కా అధికర్థద వహించవలెనని. ...ఇంజనీరింగ్ కాలేజీలను స్థాపించ... ...రి. దేశంలో మొత్తం జనాభాలో ...కు మందికైనా కనీసం సైనికశిక్షణ ...సి యున్నదనిరి. మధ్యవిషేధ నట్టా... ...కు రియమిస్తున్న ఉద్యోగాలకు ...వారినే నియమించవలెననిరి.

...శాఖామంత్రి అవినాశిలింగం చెట్టి ...సిక్ విద్యావిధానానికి ప్రస్తుత ...క విద్యావిధానానికీ చాలావ్యత్యా... ...దని, బేసిక్ విద్యా విధానంలో ...శిక్షణస్థాయిదవలసిన అవసరం ఉన్న ...రింజనీరింగ్ కాలేజీలను కొత్తగా ...టట చాలా కష్టమనిరి. ఒక్కొక్క... ...ంగ కాలేజీని స్థాపించడానికికోటి ...రూపాయలు ఆరంభవ్యయం కావ... ...టుందనిరి.

...ంమంత్రి డా॥ సుబ్బరాయన్‌గారు ...డుతూ యీవిధమున పలికిరి. క్రమ ...ధేయతలు ఉద్యోగులకు చాలా అవ... విషయము అందరు ఒప్పుకోవలసి ...అందులో పోలీసుశాఖలో యిది ...ఖ్యం గా ఉండవలసిఉన్నది. ఈ ...యతోనే ప్రత్యేక పోలీసు సిబ్బం... ...యత్నం ఏర్పరచదలచిరి. శాంతి ...ను పదిలపరుచుటకు ఆంధ్ర, తమిళ ...లలో నాలుగు పోలీసు పర్యటన ...స్థాపింపబడినవి. శ్రీ నారాయణ ...నాయుడుగారు పలికిన రీతిని యీ ...సిబ్బందిని ధాన్యం యిన్వని ఉత్ప... ...ను వేధించుటకేమాత్రం ప్రభుత్వం ...హా గ్రహించదు. ఈ సిబ్బందిలో ...ట కు ఎవరైనా ...ను పెట్టుకోవచ్చును. అర్హతనుబట్టి ...చేర్చుకోవడమగును. ఐ యన్. ఏ. ...యీ దళములో చేరుటకు ఎట్టి ...ఆటంకాలేదు.

...దరు ముస్లిం పోలీసు ఆఫీసర్లమార్పు ...మె ఇబ్రాహీముగారు విమర్శించి ...ఆ ఉద్యోగులు ఏదోఒక ప్రత్యేక ...చెందియున్న కారణమున వారిని ...జరుగలేదు. అయితే ఉద్యోగా... ...లను ఆలోచించే యీ మార్పులు ...వి కాని వేరు కాదు. ముస్లిముల ...చే జాగ్రత్త చర్యలు ప్రభుత్వం ...టున్నదని వారు అనుమానించ... ...ప్రభుత్వముపకట్టి అభిప్రాయం యే... ...లేదు. ఇటీవల దేశంలో కలిగిన ...నవలవన ప్రజలలో ముసిముల విష... ...అవిశ్వాసం కొంత ఏర్పడియున్నది. ...విశ్వాసానికి తావు యివ్వకుండేరీ ...రాష్ట్రంలోగల ముస్లిములు సోదర ...తోను, ఇండియన్ యూనియన్ ...కి విశ్వాసములతోను నుండవలెనని ...స్తున్నాను.

...ఉప్పి సాహెబు గారు ప్రభుత్వం ...ప్రజలుగాని ముస్లిములను సందేహిం... ...లేదనియు భారత యూనియన్ ...గలిగియుండుటయే ముస్లిముల వుద్దే... ...యు పలికిరి.

...త్రి మాధవ మీనన్‌గారు వ్యవసా... ...వృద్ధి నిమిత్తం 100 ట్రాక్టరులను ...వ్వం కొనవన్నదనిరి.

...యనిషేధమును క్రమముగా ఆమలు ...టకు తగినంత సిబ్బంది ఉండవలసి ...దనియు, ఆపనులు బాగా జరగా ...యోగ్యత నిజాయితీగల ఉద్యోగులు ...ం, ప్రజాసహకారము లభించడం ...మని మంత్రి జెనియస్ థామస్‌గారు

...కమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు ...చవర ప్రణాళికను అమలుపరచే ...ం ప్రభుత్వానికి కలదనియు, కొత్త ...క్రమాలకు డబ్బు జరూరుగా కావా... ...ంచేస్తే ప్రభుత్వం యీఅదనపు ...ప్రతిపాదింపదనియు పలికి.

...మపాదసాగరు ప్రాజెక్టు పనులు కొల ...ములేక సాధ్యమైనంత త్వరలో ...భించుటకే ప్రభుత్వం ...పెట్టు ...దనిరి. గ్రామప్రాంతాలలో నీటి ...అధివృద్ధి పనులేమిత్తం యేటేటా ...15 లక్షల రూపాయలు మంజూరుచేసి కోటిగా ...లతో చెప్పుచున్నారనిరి. ఈవ్యవహార ...జరుపుటకు ...గనంతేమంది లేకపోవుటవల్ల కొంత ...ంది కలుగుచున్నదనిరి.

...పెని కౌన్సిలు సమావేశం ముగిసి, ...రు 17వ తేదీనాటికి వాయిదా ...డెను.

నర్సులకు, మంత్రసానులకు క్రమశిక్షణ

నర్సింగ్ కౌన్సిల్ నియామకం బిల్లుకు అధినివేశశాసనసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబర్ 8: దేశంలోని నర్సులు, మంత్రసానులు, హెల్తు విజిటర్లు మొదలైనవారికి క్రమ శిక్షణనుఇచ్చి, వారి అభివృద్ధి విషయమై పరిశీలించే నిమిత్తం, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌ను స్థాపించాలని రాజకుమారి అమృతకౌర్ (ఆరోగ్యశాఖామంత్రి) ప్రతిపాదించిన బిల్లును, కేంద్ర శాసనసభ ఈవేళ ఆమోదించింది. ప్రభుత్వోపయోగాల నిమిత్తం ఇళ్లను స్వాధీనం చేసుకునే అధికారాన్ని ప్రభుత్వానికిఇస్తూ విద్యుచ్ఛక్తి, వర్క్స్ శాఖామంత్రి గాడ్గిల్ గారు ప్రతిపాదించిన బిల్లు మొదటిసారి ఆమోదించబడినది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వినియోగాలను క్రమబద్ధంచేసేందుకు గాడ్గిల్ గారు మొన్న ప్రతిపాదించిన బిల్లును ఈవేళ శాసనసభ సెలక్టుకమిటీకి ప్రతిపాదించింది. ఢిల్లీ, అజ్మీర్-మెర్వారా ప్రాంతాల ఇళ్లఅద్దె కంట్రోలు శాసనాన్ని (1947) ఇంకా కొంతకాలం అమలుపరిచేందుకు ప్రతిపాదించబడ్డ బిల్లునుకూడా శాసనసభ ఆమోదించింది.

నర్సింగ్ కౌన్సిల్ బిల్లు

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ ఆరోగ్య శాఖా మంత్రి రాజకుమారి అమృతకౌర్ ఈ కిందివిధంగా ప్రసంగించినది:

"వివిధ రాష్ట్రాల్లోనూ వున్న నర్సింగు కౌన్సిళ్లను సమన్వయ పరచటానికీ, దేశంలో అన్నిప్రాంతాలలోనూ వున్న నర్సులకూ, మంత్రసానులకూ, హెల్తు విజిటర్లకూ వారి వారికి ఉచితమైనవిద్య, క్రమమైన శిక్షణలు ఒకేవిధంగా వుండేట్లు చూచుటానికీ, వారికితగిన పరీక్షలను ఏర్పాటుచేసి, తద్వారా దేశమంతటా ఒకేవిధమైన యోగ్యతలను నిర్ణయించటానికి, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నియామకం అవసరం. ఇండియా, పాకిస్థానులకు రెంటికీ కలిపి క్రమ శిక్షణపొందిన నర్సులు 7 వేలూ, మంత్రసానులు 5 వేలూకన్న ఎక్కువలేరు. ఇక్కడి జనాభా అవసరాలనుచూస్తే ఈ సంఖ్యలు ఎంతో తక్కువ అని తేలుతుంది. కాబట్టి వారిసంఖ్యను అభివృద్ధిచేయటానికి తగిన ప్రయత్నాలను చేయాలి."

ఇదివరలో ఈ బిల్లును 1946 బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదించారు కాని అప్పుడు చర్చకురాలేదు. అయినప్పటికీ దీని ప్రాధాన్యతనుపట్టి ప్రత్యేక ఆర్డినెన్సు ద్వారా అమలుజరిపారు. ఇప్పటి బిల్లు ఆ ఆర్డినెన్సు స్థానే చేయబడ్డది. బిల్లుకు అందరూ అనుకూలంగానే మాట్లాడారు. శ్రీమతి రేణుకారాయ్ మాట్లాడుతూ మనదేశానికి అధమపక్షం లక్షమంది నర్సులూ, 20 వేలు హెల్తువిజిటర్లూ అవసరమనీ, ఆగృహస్థులకు సమాజంలో తగిన గౌరవం కలిగించటం అవసరమనీ అన్నది. ఆర్. కె. సిద్ధ్వా నాటు మంత్రసానులకు ప్రభుత్వం కొంత ప్రాథమికశిక్షణను ఇవ్వకపోతే, వారివల్ల కలుగుతున్నహానితగ్గదని అన్నాడు. బీగం ఐజాజ్ రసూల్ మాట్లాడుతూ నర్సువృత్తిమీదవున్న చులకనభావం తగ్గేట్లు ప్రభుత్వం ప్రచారంచేసి, వారికి తగినజీతాలనుఇచ్చి ఎక్కువమందినిచేర్చుకోవాలని సూచించింది.

శ్రీమతి సుమ్మిడివల దుర్గాబాయిగారు మాట్లాడుతూ స్త్రీలలో నర్సింగువృత్తి అంటే చాలా అసేభావం వున్నదనీ, హెల్తువిజిటర్లను మొదలైనవారిని చేర్చేటందుకు కస్తూర్బానిధి సంఘంవారు ప్రచారం చేసినప్పుడు స్త్రీలెవ్వరూ ముందుకు రాలేదనీ అన్నది. నర్సులు చాలా కష్టపడి పనిచేస్తూ, పరీక్షలకుకూడా కూర్చోవాలనీ, వారికి తగిన సౌకర్యాలు చేకూర్చాలనీ అన్నది.

ఈబిల్లులో నర్సులు మొదలైనవారికిఅవసరమైన విద్య, మొదలైన యోగ్యతలను గురించాలని పేర్కొనంతగురించాడు. డా॥ పట్టాభిగారు పల్లెటూరి మంత్రసానులను పూర్తిగా ఆణగతొక్కకూడదనీ, మన స్వామిపిళ్లగారు పల్లెలకు శిక్షణ పొందిన మంత్రసానులను పంపాలనీ సూచించారు. ఆరోగ్యమంత్రి దానికి తగినశ్రద్ధ తీసుకుంటామని చెప్పినది.

ఇండియన్ నర్సింగు కౌన్సిల్లో కేంద్ర శాసనసభ ప్రతినిధులు ఇద్దరు వుండాలన్న సంతానంగారి సవరణతో, బిల్లు అంగీకరించబడ్డది.

ఇళ్ల స్వాధీనపుబిల్లు

ప్రభుత్వం అవసరమయినప్పుడు ఇళ్లు, స్థలాలు మొదలైనవి స్వాధీనం చేసుకునే అధికారాన్నిఇస్తూ సెలక్టుకమిటీ తయారు చేసినట్లుగా గాడ్గిల్ గారు ప్రతిపాదించాడు. ఇళ్లలోనుండి ఇళ్లగొట్టపడినవారికి తగిన వసతిని చూపటం ప్రభుత్వపు విధి అని బిల్లు నిర్ణయించనందుకు తాకూర్దాస్ భార్గవా ఆక్షేపణను తెలియచేశాడు. చర్చ జరిగినసమయాటు సభలోను, "కేవలం ప్రజాక్షేమంబంధించిన ప్రభుత్వ కార్యాలకు మాత్రమే ఈవిధంగా స్వాధీనపరచుకునే అధికారం ప్రభుత్వానికి వుండాలి" అని అంగీకరించింది. లాలా దేశబంధుగుప్త, మహారాజ్‌కుమార్ బాలేందుసింహులు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినవి. ఇళ్లే యజమానులుకానీ, అద్దెకు ఉన్నవారుకానీ, ప్రభుత్వంతో కోరకపట్టఇళ్లలో నివాసంచేస్తూ ఉన్నట్లయితే, వారికి తగిన వసతులు చూపవలసే ప్రభుత్వం వారి ఇళ్లను స్వాధీనం చేసుకొనకూడదని మహారాజకుమార్ ప్రతిపాదించాడు. దేశబంధుగుప్తా ఈ విధంగా ప్రతిపాదించాడు. "దీనికి ప్రజాభిప్రాయం వ్యతిరేకంగాఉన్నది. ఈబిల్లును ఆమోదించేటప్పుడు ఢిల్లీ ఎడ్వైజరీకౌన్సిలు సిఫార్సులను ప్రభుత్వం గమనించాలి. ఇళ్లను స్వాధీనంచేసుకునే దానికన్నా, ఇళ్ళనిర్మాణాన్ని ప్రోత్సహించటం చాలా మంచిది. ఆరాధనాస్థలాలు, అనాథశరణాలయాలు, పాఠశాలలు ఈ బిల్లు కిందకు రాకూడదు. నెలకు 200 రూపాయల అద్దెసలోపువుండే ఇళ్ళకుకూడా ఇది అన్వయించకూడదు."

రెండు సవరణలూ వీగిపోయి, భార్గవా సవరణతో బిల్లు అంగీకరించబడ్డది.

ఢిల్లీ, అజ్మీర్-మార్వారా రెంట్ కంట్రోలుఆక్టు (ఎమెండ్‌మెంటు) 1947 లోని కొన్ని అంశాలను ఇంకా అమల్లో వుంచాలన్న బిల్లుకూడా ప్రతిపాదించబడ్డది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, వినియోగాలను క్రమంగా చేసేందుకు నిర్ణయించబడ్డ రేమన లైజేషన్ బిల్లుపై మొన్నజరిగిన చర్చకు విద్యుచ్ఛక్తిమంత్రి ఈ కింది సమాధానం ఇచ్చాడు.

"ఈ బిల్లు అభివృద్ధి నిరోధకమూ కాదు, కాంగ్రెసుకూ వ్యతిరేకంకాదు. కాంగ్రెసు తన కరాచీతీర్మానంలో 'పరిశ్రమలను ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనం (జాతీయం) చేసుకోవాలి, లేక వాటిని తన అదుపులో వుంచుకోవాలి' అని నిర్దేశించింది. ఈ బిల్లు విద్యుచ్ఛక్తి పరిశ్రమను ప్రభుత్వపు కంట్రోలు కిందకు తెస్తుంది. దీనివల్ల జాతీయం చేయటం ఎక్కువ అనుకూలం అవుతుంది."

బిల్లును సెలక్టు కమిటీకి పంపటానికి శాసనసభ రేపు సమావేశమవుతుంది.

ఇండియాకు 390 వేల టన్నుల బియ్యం

1948 మొదటి ఆరునెల్లకూ ఆహారసంఘం కేటాయింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 8: 1948 వ సంవత్సరం ప్రథమార్థభాగానికి అంతర్జాతీయ ఆహార సంఘంవారు ఇండియాకు 3లక్షల 90 వేల టన్నుల బియ్యం ప్రత్యేకించారని తెలుస్తున్నది.

1947 వ సంవత్సరానికి అంతకూ కలిపి ఇండియాకు 26 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మంజూరుచేయబడినవి; ఇందులో నవంబర్ మాసాంతంలోగా 24 లక్షల 80 వేల టన్నులు ఇండియాకు చేరినవి.

చైనా రేవుకు ఆహారనౌక

మద్రాసు, డిసెంబరు 8: దేశాంతరాల నుంచి 9 వేల టన్నుల బియ్యం వేసుకొని ఎస్. ఎస్. విలియమ్ హడ్సన్ అనే నౌక కొచిన్ రేవుకు డిసెంబర్ 7 న చేరుకున్నది. ఇందులోంచి తిరువాన్కూర్‌కు 6,500 టన్నులు కొచిన్‌కు 2,500 టన్నులు పంపడం అవుతున్నది. ఎస్. ఎస్. హాయ్‌టి యెత్ అన్న ఓడరేవుగల దయామ్ నుంచి 7,422 టన్నుల బియ్యం మద్రాసురేవులో దిగినవి. పెనూర్‌కు 3 వేల టన్నులు, కొచిన్‌కు 2,000 టన్నులు, శేషం తిరువాన్కూర్‌కు పంపించబడుతుంది.

బాలిరెడ్డిగారి రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 8: ప్రపంచ ఆహార వ్యవసాయసమావేశానికి భారతీయ ప్రాతినిధ్యసభ్యుడుగా వెళ్లిన సి. బాలిరెడ్డిగారు ఇవాళనే లండన్‌నుంచి న్యూఢిల్లీ వచ్చారు. ఇండియాలో అధికాహారోత్పత్తి ఉద్యమాన్ని తీవ్రతరం చెయ్యాలనీ, వ్యావసాయకదేశమైన ఇండియా స్వయంపోషకం కాలేనిపక్షంలో అది యావత్ప్రపంచానికే దెబ్బ అనీ, బాలిరెడ్డిగారు సే డోక ప్రకటనలో ఉద్ఘాటించాడు.

నిజాము పై హత్యాప్రయత్నం:

కుట్రదారుల అరెస్టు

హైదరాబాదు, డిసెంబరు 8: హైదరాబాదుకు దక్షిణంగా 18 మైళ్ల దూరములోఉన్న పలమకోట అనేగ్రామంలో గంపయ్య అనబడే గంగారాము అనే అతనిని నిజాము ప్రభుత్వపోలీసులు అరెస్టు చేసిరి. అతనివద్ద చేబాంబులు రెండుదొరికినవి. గత 4-వ తేదిని నిజాము మోటారుకారు మీద నారాయణరావు విసరినటువంటి చేబాంబువంటివే యివి. గంపయ్య యింటిలో తుపాకి తోటాలు రివాల్వరులోని వేర్వేరు భాగములు దొరికినవి. పాడిచేసిన విషపదార్థములుకూడా దొరికినది. దానిని రసాయన పరీక్షకై పంపిరి. అరెస్టుచేయబడిన వానిని మేజిస్ట్రీటు ఎదుట హాజరుపరచిరి. పోలీసు దర్యాప్తు పూర్తియగువరకు అతనిని పోలీసుబందీలో ఉంచియున్నారు. నారాయణరావువద్దను గంపయ్యవద్దను పట్టుకోబడిన చేబాంబులు యంత్రంతో తయారు చేయబడినవై యున్నవి. అవి పటాలములు ఉపయోగించెడి చేబాంబులుగా ఉన్నవి. వాటికి పైనకప్పబడిన రేకు ఉక్కురేకుగా ఉంది. కోడిపిడ్డు ఆకారంలో ఉన్నాయి. అడ్డం నిలువు ఎర్రనిగీతలు ఉన్నాయి చుట్టూ ఆకుపచ్చనిపట్టీ ఉంది. ఈచేబాంబు 4 అంగుళములు నిడివి 2 అంగుళములవెడల్పు కలది. ప్రాణాలకు తెగించి కుట్రలు సాగించుచున్న ఒక రహస్యసంఘం ఏర్పడియున్నదని పోలీసులు అనుమానించుచున్నారు.

పరంగలు జిల్లా శుభ్రపీడు కాల్పులు

నిజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 7: నిజాము రాష్ట్రమందు పరంగలు జిల్లాలోని శుభ్రపీడు అనే గ్రామములో నిజాము పోలీసులు తుపాకుల కాల్చిరనియు, ఆసందర్భములో 8 మంది మరణించిరనియు 30 మంది గాయపడిరనియు మద్రాసులోని ఒక పత్రిక ప్రకటించింది. కాని యిది అసత్యమని ఖండించుచు నిజాము ప్రభుత్వము యిట్లు ప్రకటించినది.

నిజముగా జరిగిన విషయమేమనగా, 500 మంది దుర్మార్గులు శుభ్రపీడులోని పోలీసు శాఖామీదకు దండెత్తి వచ్చిరి. మహబూబాబాదులోని ముసాఫరుఖానా తలుపులెట్టుటకు ప్రయత్నించిరి. వెంటనే పోలీసులు అచటికి వెళ్లి (ముసాఫరుఖానా ఉన్నటువంటి ఆబాదుపాలెంకు వెళ్లి) జనాన్ని తరుమగొట్టుటకు ప్రయత్నించిరి. 25 మంది పోలీసులు యీ రీతిగా ప్రయత్నించగా ఆ జనులే తుపాకులు కాల్చిరి దానికి ప్రతిగా పోలీసులు తిరిగికాల్చిరి. పోలీసుల కాల్పువల్ల ఒకనికి మాత్రము గాయమయ్యెను. అంతట అల్లరి అణచివేయబడెను.

నిజాం గారి పత్రికానిరోధ శాసనం

హైదరాబాదు, డిసెంబరు 7: నిజాము ప్రభుత్వము పత్రికల స్వాతంత్ర్యమును నిరోధిస్తు ఒక చట్టమును అమలు పరచెను. పత్రికను ప్రకటించదలంచినవారు పోలీసు కమీషనరు ఎదుటగాని, తాలూకుదారు ఎదుటగాని ఆ విషయం తెలియబరచి అందుకు అనుమతిని పొందవలెను. ఈ నిబంధన డిసెంబరు ఒకటో తేదీనుంచి అమలులోనికి వచ్చింది. నిజాం సంస్థానవాసి కానివాడుగాని, మెట్రికుయ్యేషను పరీక్షయైనను దానికి సమానమైన పరీక్షయైనను పాసు కానివాడు పత్రికను ప్రకటించుటకు అనుమతి పొందజాలడు. పత్రికను ప్రకటించదలంచే వానివద్దనుంచి నిజాం ప్రభుత్వము వెయ్యిరూపాయల వరకు హామీ కోరవచ్చును. ఏ పత్రికయైనను సూత్యలను జోర్జయ్యములను నిజాము ప్రభుత్వము యెడల ద్వేషమునుగాని పురిగొల్పుచున్నట్లుగా కన్పించిన యెడల పోలీసు కమీషనరుగాని తాలూకుదారుగాని అట్టిపత్రిక వద్దనుంచి రూ 5,000 ధరావతు కోరవచ్చును. అధికారం పొందని పత్రిక ఏదైన ప్రకటితమైతే, సోదాలు చేయుటకు పోలీసువారికి అధికారముండును. అట్టిపత్రికల ప్రతులను వారు తీసికోవచ్చును. పత్రికలను అమ్మేటటువంటి న్యూసు ఏజంట్లు కూడా ధరావతులను చెల్లించవలసినదిగా ప్రభుత్వము కోరవచ్చును. పుస్తకములను అచ్చువేసే ముద్రణాలయములకు వర్తించెడి నిబంధనలు కూడా ఇందులో కలవు. ఈ నిబంధనలను ఉల్లంఘించినవారికి రూ 2,000 కు మించని జరిమానాగాని 6 నెలలకు మించని జైదు శిక్షగాని లేదా అవి రెండూగాని విధింపబడవచ్చును.

విజయనగరం మునిసిపల్ ఉపాధ్యక్షుని ఎన్నిక

విజయనగరం, డిశంబరు 6: ఈ పట్టణ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడుగా శ్రీ బి. రామసింగుగారు ఎన్నిక అయారు.

పూర్తిగా స్వదేశీ విమానం

1948 డిసెంబరునాటికి తయారు

న్యూఢిల్లీ, డిశంబర్ 8: "హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ కంపెనీవారు ఇండియన్ విమానదళం ఉపయోగం కొరకు 'పెర్సివాల్ - ప్రెంటిస్' రకపు శిక్షణ విమానాలను తయారుచేసే అధికారాలను, పెర్సివాల్ కంపెనీతో చేసుకున్న ఒప్పందంద్వారా సంపాదించింది. ఇండియన్ విమానదళానికి కావలసిన విమానాలన్నిటినీ హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీచేతనే తయారు చేయించాలని ప్రభుత్వ సంకల్పం. విదేశాలనుండి తెప్పించే కొన్నిభాగాలతో 1948 మేళ్లో మన దేశంలో మొదటివిమానం తయారవుతుంది. 1949 డిశంబర్ కల్లా నూటికి నూరుపాళ్లు స్వదేశీవిమానం మనదేశంలో తయారవుతుంది." అని పరిశ్రమల శాఖామంత్రి డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు, సంతానంగా రడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు.

ప్రత్యేక సలహాసంఘం

"ఇండియన్ విమాన దళానికి కావలసిన విమానాలన్నీ హిందూస్థాన్ కంపెనీవారి చేతనే చేయించవలెనని ప్రభుత్వం సంకల్పించినది. అందుచేత కంపెనీ డైరెక్టర్లకు సలహాల నిచ్చేందుకూ, కంపెనీకీ, ప్రభుత్వానికీ మధ్యవర్తులుగా పనిచేసేందుకూ ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమిస్తుంది. ఈ సంఘంలో రక్షణ, రైల్వేసంస్థల ప్రతినిధులూ, ప్రభుత్వానికి సంబంధించిన విమానయానాల ఉద్యోగి ప్రతినిధీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఆవియేషన్) ఉంటారు.

వీరేకాక, టెక్నికల్ విషయాల్లో కంపెనీకి సలహానిచ్చేందుకు, కంపెనీ ఉద్యోగులతోనూ, ఇండియన్ వైమానికదళోద్యోగుల తోనూ ఏర్పడిన ఒక టెక్నికల్ సలహాసంఘం కూడా ఉంటుంది. ఏ రకపు విమానాలు తయారుచేసేదీ రక్షణ మంత్రిమాత్రమే నిర్ణయిస్తాడు. ఆయన దానిని నిర్ణయించిన తర్వాత కంపెనీకి తయారు చేసేందుకు ఆర్డరు ఇస్తారు.

ప్రస్తుతం విదేశాల రకాలను మాత్రమే మన విమానదళం ఉపయోగిస్తుంది. పెర్సివాల్-ప్రెంటిస్‌రకపు విమానాలు 50 కి రక్షణశాఖ ఆర్డరు ఇచ్చారు. ఎప్పుడూ ఇతరదేశాల సహాయాలమీద ఆధారపడకుండా, మన అవసరాలకు తగిన డిజైన్లు, రకాలు నిర్ణయించేందుకు 'డిజైన్, డెవలప్‌మెంటు' సెక్షన్ను హిందూస్థాన్‌కంపెనీలో ఏర్పరచబోతున్నాము.

ప్రభుత్వ తోడ్పాటు

హిందూస్థాన్ కంపెనీవారు విమానాలనే కాక మంచి రకపు మూడవ తరగతి పెట్టెలను తయారుచేస్తారు. 100 పెట్టెలు తయారు చేసేందుకు అప్పుడే రైల్వే శాఖవారు ఆర్డరుకూడా ఇచ్చారు. ఇంకా కొత్తరకాల పెట్టెలను తయారు చేయటం మొదలైన విషయాలు ఆలోచనలో వున్నవి. ఈ పెద్ద కార్యక్రమం సాగించేందుకు వీలుగా ఉండటానికీ, కంపెనీ షేర్లకింద అనుమతించబడ్డ ధనం 75 లక్షల నుండి 175 లక్షలకు పెంచడ్డది."

ఉక్కు పరిశ్రమ

48 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు గొప్ప ఉక్కు కర్మాగారాలను నిర్మించటానికి ఏర్పాట్లు జరుగుతున్నవని, సంతానంగారు అడిగిన ఇంకొక ప్రశ్నకు డా॥ ముఖర్జీగారు తెలియజేశారు. ఆ కర్మాగారాల్లో ఒక్కొక్కటి ఏడాదికి 5 లక్షల టన్నుల ముడిఉక్కును చేస్తుంది. అవసరమయితే ఉత్పత్తిని 10 లక్షల వరకూ పెంచే సామర్థ్యంకూడా వీటికి వుంటుంది. ఇప్పటికే దేశంలో వున్న కర్మాగారాలు శక్తికొలదీ ఉత్పత్తి చేసేందుకూ, ఉత్పత్తిశక్తిని కొత్త పరికరాల ద్వారా పెంచేందుకూ ప్రభుత్వం సాయం చేస్తున్నది.

ఆయుధ కర్మాగారాలు ప్రజోపయోగం నిమిత్తం వివిధ రకాల ఉక్కు సామగ్రులను తయారు చేస్తున్నవి."

ఎరువుల ఫ్యాక్టరీ

"సింద్రీ ఎరువుల ఫ్యాక్టరీ సామానులు కొన్ని పనకటి వాడకాన పట్టి కరాచీకి రాగా, పాకిస్థాన్‌వారు తీసుకున్నారు మిగిలిన యంత్రాలు సరాసరి బొంబాయికే వచ్చే ఏర్పాట్లు చేశాము." అని ఆయన ఇంకొక ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు.

సక్రమ ధరలకు చక్కెర అమ్మకం

అధినివేశ శాసనసభలో ప్రశ్నలకు ఆహారమంత్రి సమాధానాలు

న్యూఢిల్లీ, డిశంబర్ 8: పంచదార కంట్రోలును ఎత్తివేస్తున్నప్పటికీ ఫ్యాక్టరీలలో నిలవలను స్తంభింపచేస్తూ ఉత్తరువు లిచ్చినందుకు ఇండియా ఆహారమంత్రి డా॥ రాజేంద్రప్రసాద్ కేంద్రశాసనసభలో వివరిస్తూ "దానివలన పంచదార సక్రమమైన ధరలకే ప్రజలకు దొరికేటట్లు ప్రభుత్వం చూడగలదు," అని అన్నారు.

దేశంలో పంచదార ఉత్పత్తిని ఎక్కువ చేయటానికి ప్రభుత్వం నిశ్చయించుకున్నదనీ, వివిధ రాష్ట్రాలలోనూ, సంస్థానాల్లోనూ 45 కొత్తమిల్లులను స్థాపించటానికి అనుమతించేందుకు అంగీకరించిందనీ ఆయన ప్రకటించాడు.

ప్రశ్నోత్తరాలు

"పంచదార కంట్రోలు ఎత్తివేసినప్పటికీ ఫ్యాక్టరీల నిలవలు ప్రభుత్వం స్తంభింపచేయటంలో ఉద్దేశం ప్రస్తుతపు రేట్లకు కానీ, సిండికేట్ నిర్ణయించటానికి కానీ అమ్మకించటమా?" అని పండితబాలకృష్ణశర్మ ప్రశ్నించాడు.

దానికి రాజేంద్రప్రసాద్ సైజవాబును ఇచ్చాడు.

పండితకుంజ్రూ: ఢిల్లీలో పంచదార మణుకు 56 రూపాయలు అయినమాట నిజమేనా?

డా॥ రాజేంద్ర: నేనది చెప్పలేను. మిల్లు పంచదార కంట్రోలురేటు మాత్రం రు. 20-14-0

కుంజ్రూ: అయితే ధరలను పెంచటానికే ప్రభుత్వం కంట్రోలు తొలగించిందా? (నవ్వులు)

డా॥ రాజేంద్ర: లేదు.

కుంజ్రూ: కంట్రోలు రద్దుచేయటంలో ఉద్దేశమేమిటి?

డా॥ రాజేంద్ర: ఆవిషయమై చాలా ఉన్నది. 10-వ తేదీన దానినిసరించి ఒక ప్రకటన చేయబోతున్నాను.

సంయుక్తరాష్ట్రాల్లో ఇంకా కంట్రోలుంచవున్నది మామూలు పంచదార కాదు అది అక్కడమాత్రమే తయారయే ఖండ్‌సారీ చక్కెర.-గ్రోయు. పి. ప్రభుత్వం ఇండియా ప్రభుత్వఅనుమతిలోనే దానిని చేసింది. అని ఆయనకుంజ్రూగారి ఇంకొక ప్రశ్నకు సమాధాన మిచ్చాడు.

అధికోత్పత్తికి పథకం

"దేశంలో పంచదార ఉత్పత్తిని నివిఎక్కువ చేసేందుకు షుగర్ సెల్ సిఫార్సుల ననుసరించి వివిధ రాష్ట్రాల్లోనూ, సంస్థానాలలోనూ 45 కొత్తమిల్లులనుస్థాపించేందుకు అనుమతి నివ్వటానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఉన్న ఫ్యాక్టరీలను పరిమితంగా అభివృద్ధి చేసుకొన నివ్వటానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. అప్పుడే 13 మిల్లులు దినమతికి లైసెన్సు ఇవ్వబడ్డది. యు. పి, అసాం, బీహార్, తూర్పుపంజాబు, పశ్చిమబెంగాల్ ప్రభుత్వాలు ఇంకా ఫ్యాక్టరీస్థానాలను నిర్ణయించుకోలేదు. బొంబాయి ప్రభుత్వం ఆహారకాటాకంతీలేవరకూ పంచదార మిల్లులను పెట్టదలచుకోలేదు" అని ఆయన వివరించాడు.

ఎన్. సి. సామంతా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్రప్రభుత్వ ఆహార విభాగంలో మార్పులుచేయ నిశ్చయించారనీ, అది వివిధరాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకూ తెలియచేయబడ్డదనీ, దానిమీద 10 వ తేదీ ఒక ప్రకటనను చేస్తానని ఆయన అన్నాడు.

"మన ప్రభుత్వం గోధుమల కొరకు ఆస్ట్రేలియాకు రాయి భారం పంపాలని ఆలోచిస్తుండగా ఆస్ట్రేలియా ప్రభుత్వం గోధుమధరలను విపరీతంగా పెంచివేసింది కాబట్టి ఆహారధాన్యాలమీద అక్రమ లాభాలను కొట్టుకున్నందుకు మన ప్రభుత్వం ప్రపంచ ఆహారసంస్థకు విజ్ఞప్తి చేసే విషయం ఆలోచిస్తున్నదా?" అని ఆచార్య రంగాగారు అడిగారు.

ప్రస్తుతం ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నవనీ, అవి ఏవిధంగా తేలనిదే ఏదీచేయటం సాధ్యం కాదనీ ఆయన జవాబిచ్చాడు.

కంట్రోల్ వుంటేనే తమకు లాభమట

గోర్వాలాలు చక్కెర మిల్సు యజమాని జవాబు

కలకత్తా, డిసెంబరు 8: "ఇదివరదాకా ధరల నిర్ణయ సంఘాధ్యక్షుడుగా వున్న ఎ. డి. గోర్వాలాగారు, పంచదార కంట్రోలు పోవటంవల్ల ప్రజలు ఒక్క మిల్లు యజమానులకే ఈ సం॥ నిలవల మీద 8 కోట్ల 19 లక్షలూ, వచ్చే పంటమీద దాదాపు 24 కోట్లూ ఇల్లించవలసి వస్తుందని నిన్న చేసిన ప్రకటన చూసి, చాలా ఆశ్చర్యపడ్డాము. పరిశ్రమ స్థితిగతులు కరికించి కంట్రోలు తొలగించటం న్యాయబద్ధమని షుగర్ సిండికేట్ ప్రకటించగా ఆయన ఈ విధంగా అనటం ఆశ్చర్యంగానే వున్నది. ప్రభుత్వం పంచదార నిలవలను తీసుకునేటప్పుడు ప్రస్తుత కంట్రోలుధరలే తీసుకుంటున్నది. అటువంటప్పుడు మిల్లు యజమానులకు ఈ పలు సరుకులో వచ్చే అదనపు లాభమ



మంచి ఆరోగ్యమునకు, దార్ఢ్యతకు, సంపుకొనుటకు ముందు క్రమము తప్పకుండ రెండు బైల్ బీన్సు బిళ్లలను సేవించుము.

బైల్ బీన్సు కేవలము పదార్థపరి సంబంధమైన వనుటచేత, యిని మాంద్యము, అజీర్తి తేడెరక జబ్బులకు కారణమైన ఆహార మలినములను ప్రేగులలోనుండి నెమ్మదిగాను పటుతరముగాను పారద్రోలును. ఇవి శరీరము నంతను చక్కపరిచి, ఉజ్వలమైన ఆరోగ్యమునకు దార్ఢ్యతకు పునాదియైన అంతరారోగ్యమును గూర్చును.

ఎల్లప్పుడూ కులాసాగా నుండుటకు, ప్రపంచములో శ్రేష్ఠమైన టానిక్ విరేచనకారి బిళ్లలయిన బైల్ బీన్సును సేవించుము.

అంతరారోగ్యమునకు బైల్ బీన్సు

BILE BEANS

తీసికొనండి

ఏజంట్లు: మెసర్సు దాట్లా అండ్ కంపెనీ, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

బాంబే లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

స్థాపితము 1908. హెడ్డాఫీసు : బొంబాయి.

దక్షిణయిండియాకు చీఫ్ ఏజంట్లు :

కోచికార్ బ్రదర్సు లిమిటెడ్

మొదటి తరగతి భారతీయ జీవితకంపెనీ తరపున ఏజంట్లుగానూ, ఎగ్జామినర్లుగానూ, ఇన్‌స్పెక్టర్లుగానూ పనిచేయుటకు, పిటిలోను, ఆంధ్ర జిల్లాలలోను, పలుకుబడి అసక్తిగలవారి నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

మదరాసు ఆఫీసు :
పో. బా. నెం. 337, 30 మౌంట్ రోడు,
మదరాసు 2.

విశాఖపట్టణమునుండి రంగూన్ ప్రయాణము

ఎస్. ఎస్. జలదుర్గ విశాఖపట్టణమునుండి రంగూనకు సుమారు ఈనెల 22-వ తేది ప్రాంతములో బయలుదేరును. ఇందులో 1, 2, డెక్ తరగతి ప్రయాణీకులు వెళ్లవచ్చును.

బర్మాకు వెళ్లదలచిన ప్రయాణీకు లందరు, మొట్టమొదట ఆయాసందర్భములను బట్టి, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రెంట్సు విశాఖపట్టణము వారివద్దనుండి, 'ఆక్షేపణలేని' సర్టిఫికెటు గాని, ఇండియన్ ఎమిగ్రేషన్ రూల్సుక్రింద, 14 నెంబరు ఫారములో సర్టిఫికెటుగాని పొంది ఆతరువాత, విశాఖపట్టణములోని బర్మా గవర్నమెంటు ఇమిగ్రేషన్ ఆఫీసరుగారినుండి ఇమిగ్రేషన్ పర్మిటు తీసుకొనవలెను.

ఈ ఇద్దరు ఆఫీసర్లు జారీచేసిన డాక్యుమెంట్ల ఆధారముమీదనే టిక్కెట్లు యివ్వబడును. బుకింగ్సు వగైరాలకు:

ఏ. వి. భానోజిరావు, గరుడ పట్టాభిరామయ్య అండ్ కంపెనీ,
ఏజెంట్లు: సిండియా స్టీం నావిగేషన్ కంపెనీ, లిమిటెడ్.,
'పోర్టు వ్యూ' హార్బరు మెయిన్ గేటువద్ద, విశాఖపట్టణము.

సౌత్ ఇండియన్ రైల్వే

సౌత్ ఇండియన్ రైల్వే గ్రెయిన్‌షాపులకు 1947 సం॥రం డిశంబరు 1948 జనవరి నెలలలో

కందిపప్పు, మినుములు, పెసలు, సప్లయిచేయుటకు టెండర్లు

సౌత్ ఇండియన్ రైల్వే గ్రెయిన్‌షాపులకు 1947 సం॥రం డిశంబరు, 1948 సం॥రం జనవరి నెలలలో కందిపప్పు, మినుములు, పెసలు సప్లయిచేయుటకు 2-వ పేరా 5-వ కాలములో చెప్పిన విధముగా సూపర్ స్క్రైబ్ చేసి, సీల్డు కవర్లలో విడివిడిగా టెండర్లు 16-12-1947 తేది మధ్యాహ్నం 12 గంటలవరకు డిప్యూటి జనరల్ మేనేజరు (గ్రెయిన్ షాప్సు) వారికే తీసుకొనబడును.

2. ప్రతి సరుకులోను కావలసిన మొత్తపు పరిమాణములు ఈ దిగువచూపబడినవి.

సీరియల్ నెంబరు	సరకు	యూనిట్	కావలసిన మొత్తం	టెండరు పైన వ్రాయవలసినది.
1	2	3	4	5
1	కందిపప్పు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	1200 బస్తాలు	"GS. 949/D/Dec.'47"
2	మినుములు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	1200 బస్తాలు	"GS. 949/B/Dec.'47"
3	పెసలు	నికరంగా 60 మద్రాసు పళ్లు గల బస్తా	800 బస్తాలు	"GS. 949/GG/Dec.'47"

నోటు:-పైన చూపబడిన వాటికంటె తక్కువ మొత్తములకు గూడ టెండర్లు పంపిన ఆలోచింపబడును.

3. టెండర్లు పెట్టదలచువారు నిర్ణీతఫారంలో టెండర్లు పంపవలయును. దిగువ సంతకముదారుకు దరఖాస్తు చేసినచో షెడ్యూలు, స్పెసిఫికేషనులతో కలిసిన నిర్ణీతఫారములు ఉచితముగా పొందవచ్చును.

తిరుచినాపల్లి,
4-12-1947.

డిప్యూటి జనరల్ మానేజరు,
గ్రెయిన్ షాప్సు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒకఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలివారి 45 నవలలు. 11 నాటకములు, 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి.

అన్నిబుక్ షాపులలోదొరుకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

హైదరాబాదు ప్రజోద్యమం

చెన్నరాష్ట్రపౌరులకు విన్నపం

చెన్నపురి, డిశెంబరు 8: "హైదరాబాదులో మానవులు రెండుగా చీలారు. ఒకరు మానవత్వాన్ని నిలపటానికోసం పోరాడుతున్నారు. ఇంకొకరు మానవత్వాన్ని నాశనం చెయ్యటానికి పూనుకున్నారు. మన జాతీయ పతాకాన్ని భారతదేశమంతటా నిరాఘాటంగా ఎగురవెయ్యాలంటే హైదరాబాదు సోదరులకు సహాయం చెయ్యటం అత్యవసరం." అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు నిన్న సాయంకాలం ట్రిప్లికేన్ సముద్రతీరంలో ఉపన్యసించిరి. సభకు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారధ్యక్షతవహించిరి.

శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రసంగించుచూ, యథాతథవు ఒడంబడిక ప్రజోద్యమముపై దెబ్బతీసినదనిరి. ప్రజాభిప్రాయముతోనే రాజ్యమునకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడవలెను. పైగా నిజాంప్రాబాదునుంచి సేనలను ఉపసంహరింపవలెనని ఒడంబడికలోనున్నది. ఇట్లు జరిగినచో, ప్రజలు ఇంకనూ బాధలు పడుదురు. నైజాంకు ఆయుధములనుకూడా సప్లయిచేయవచ్చునని ఒడంబడికలో నున్నది. ఈ ఆయుధములు ప్రజలను బాధించుటకే వినియోగింపబడునుగాన భారత ప్రభుత్వమువారు జాగ్రత్తపడి, హైదరాబాదును రక్షింపవలెనని శ్రీ నారాయణరెడ్డిగారనిరి.

శ్రీ ఎల్లారెడ్డిగారు మాట్లాడుచూ ప్రజాస్వామ్యమును కాంక్షించు వారెవ్వరునూ, హైదరాబాదులో జరుగుచున్న సంఘటనలను చూచి ఊరుకొనజాలరనిరి. హైదరాబాదులో ప్రజాస్వామ్యమునకు స్థానము లేకున్నచో భారతదేశములో ప్రజాస్వామ్యము నిరర్థకము. భారత ప్రజలందరూ ఒకటే. సంస్థానేతరులు అనుభవించు ప్రజాస్వామ్యములో హైదరాబాదువారు కూడా పాల్గొనునట్లు చేయకలెను అని శ్రీ ఎల్లారెడ్డిగారనిరి.

శ్రీయుతులు పట్టాభిరామయ్య, ఈశ్వరన్, రాజగోపాలాచారి గారలుకూడా మాట్లాడిరి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, ప్రతి ఒక్కరునూ, హైదరాబాదు ప్రజోద్యమమునకు చేతనైనన్ని విధములా సహాయము చేయవలెనని కోరిరి.

డిసెంబరు 17 న గుంటూరులోసభ

మదరాసు, డిసెంబరు 8: నిజాం ప్రజల స్వాతంత్ర్యోద్యమ ఆంధ్ర సహాయ సంఘ అధ్యక్షు కార్యదర్శులైన కాళేశ్వరరావు, ఆర్. కె. రామలింగారెడ్డిగారలు ఈవిధంగా ప్రకటిస్తున్నారు. "ఈ సహాయ సంఘసమావేశం డిసెంబరు 17 తే మధ్యాహ్నం 2 గం నుంటూరు పురమందిరంలో జరుగుతుంది. సభ్యులందరూ తప్పక హాజరుకావాలని కోరుతున్నారు. త్వరలో జరుగనున్న నిజాం స్వాతంత్ర్యోద్యమానికి శాయశక్తులా సహాయపడేటి త్తేం పటుతరమైన విధానాన్ని అవలంబించవలసివున్నదని సభ్యులు గమనించాలి." యు. ప్రె.

కార్యాచరణసంఘ నిర్ణయాలు

చెన్నపట్నం, డిసెంబరు 7 : నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘం వారు గత మూడు రోజులలో ఇక్కడ సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారి అధ్యక్షతను సమావేశాలుజరిపి, భాగ్యతాయుత ప్రభుత్వం కోసం, సంస్థానం భారతసమస్యలో చేరేటట్లు చేయడానికి తాము గత ఆగస్టు 6 న ప్రారంభించిన సత్యాగ్రహ సమరగతిని సింహావలోకనంచేసి భవిష్యత్ కార్యక్రమం విషయమై ఈ దిగువ ప్రకటన చేశారు.

నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యాచరణ సంఘం, స్థితిగతులను జాగ్రత్తగా పర్యాలోచన చేసినమీదట, నిజాం ప్రజల ఎదుటనున్న వివిధ సమస్యల విషయంలో సంస్థాన కాంగ్రెస్ అభిప్రాయ సేమిటో, ఏమిచేయతలచినదో పునరుద్ఘాటించడము, స్పష్టపరచడము అవసరమని భావిస్తున్నది. కులమత జాతివివక్షతలేకుండా సంస్థాన పౌరులైన ప్రతివానికీ 'ప్రజాస్వామ్య స్వేచ్ఛ' ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రధానంగా పెట్టుకొన్న సిద్ధాంతం.

నిజాం సంస్థానం, ఆపాటికొన్నే అన్ని సంస్థానాలు భారత సమస్యలో చేరే సమయ సంస్థాన ప్రజల ప్రజాస్వామ్య స్వేచ్ఛతో అవినాభావ సంబంధం కలిగివుంది. ఆ రీత్యావారి స్వాతంత్ర్య పోరాటంలో భాగమైవుంది. భారతదేశ ప్రస్తుత వ్యవస్థపట్టి సంస్థానాలు భారత సమస్యలో చేరడం అనివార్యం. నిజాము భారత ప్రభుత్వము చేసుకొన్న యథాతథపు ఒడంబడికలో ఈ వాస్తవ విషయమే అల్పాంగా గుర్తించబడింది. కాని సమస్య పరిష్కారం కాలేదు. జాయిదా పడింది. భారత సమస్యలోచేరే సమస్య పైబెడిపోవ్వాలా నిర్ణయమవుతుందని నిజాం ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం అవసరమని ఈ కమిటీ భావిస్తున్నది.

భాగ్యతాయుత ప్రభుత్వస్థాపన అవ్యాకతనుగురించి ఇప్పుడు హామీవారం చేయనక్కరలేదు. స్వతంత్ర భారత ప్రజాస్వామికరాజ్య నిర్మాణానికి అది ప్రాతిపదిక. భారతప్రజల సాంఘిక ఆర్థిక అభ్యుదయానికి సంబంధించిన విస్తృత, క్లిష్ట సమస్యల పరిష్కారం రాజ్యాధికారం ప్రజల హస్తగతమయితేగాని సుగమం కాదు. అది ప్రజలకు సంబంధించిన సమస్య. ఏఒక్కపార్టీకో సంబంధించినది కాదు. కనుక సంస్థానంలో భాగ్యతాయుత ప్రభుత్వస్థాపన మరతులపై జరిగేది కాదు. మహాఘనతవహించిన నిజాంనవాబుగారి ఆధిపత్యాన భాగ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని సంస్థాన కాంగ్రెస్ లక్ష్యం. ఇది అసందిగ్ధంగా ఆమోదింపబడాలి. మిగతా సమస్యల విషయం విచారించకముందు ఈవిషయమై స్పష్టమైన ప్రకటన జరగాలి. నిజాం సంస్థానంలో ప్రజాస్వామ్య రాజ్యవిధానాన్ని అభివృద్ధిలోకి తీసుకరావడానికి సంస్థానకాంగ్రెస్ ఆ సిద్ధాంతాన్ని అంగీకరించే అన్ని వర్గాలతో కలిసి పనిచేస్తూనే వుంటుంది.

ఈ సిద్ధాంతం ఆచరణలో ఏ రూపు దాల్చవలసినదీ ప్రజలే, ప్రజాపరిషత్తుపన్నుకొనే తమ ప్రతినిధులద్వారా నిర్ణయిస్తారు. ఆ పరిషత్తు సంస్థానస్థితిగతులకు అనుగుణంగా రాజ్యాంగచట్టం తయారు చేస్తుంది.

ఈ విధంగా చెప్పడంలో ఈ సంఘం, నిజాంలోని ముస్లిముల స్థితిగతులను బాగా గమనించేవుంది. ప్రజాస్వామ్య సిద్ధాంతాల వల్ల కలిగే రాజకీయమార్పుల మూలాన ముస్లిముల ఆర్థిక పరిస్థితులు ఆకస్మాత్తుగా తారుమారు అవుతాయని కొందరిలో వున్న భయాందోళనలనుకూడా ఈ సంఘం గమనించింది. సంస్థాన కాంగ్రెసుకు ప్రజల అందరి రాజకీయ స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో ఆర్థిక స్వాతంత్ర్యంకూడా అంత ముఖ్యమని స్పష్టపరుస్తూ, కొబట్టి ఎవరికీ ఎట్టి భయాలూ అనవసరమని ఈ సంఘం ఉద్ఘాటిస్తున్నది.

ప్రజాస్వామ్య సిద్ధాంతాలను తు. చ. అనుసరించే ఏ బాధ్యతాయుత ప్రభుత్వ మూకూడా వివక్షతా పూర్వక చర్యలు జరపజాలదు. సాధారణ ప్రజలలో ఏ ఒక్కని జీవితానికీ అడ్డంకు కలిగించదు. ప్రతి సమస్యా ప్రజాస్వామ్య సిద్ధాంతానుసారమే పరిష్కృతమవుతుంది.

ఇట్టి పరిస్థితులలో ఎవరైనా ప్రజా స్వామ్య పద్ధతులు పనికి రావని ప్రాతికూల్యం వహించవచ్చునూ, అస్వాయమూ, ప్రజాస్వామ్య విరుద్ధమూ అయిన మత రీత్యా సరిసమాన ప్రాతినిధ్య మన్న సూత్రాన్ని ప్రాతిపదికగా ఉంచుకొని ప్రజాస్వామ్యం కోసం జరిగే ప్రయత్నాన్ని భంగపరచడమూ దుష్ట బోధపాటు. నిజాం వర్తమాన వ్యవస్థలో అట్టి ప్రయత్నంవల్ల ముస్లిం స్వప్రయోజకుల ప్రాధాన్యం ఉన్నదున్నట్లు కొనసాగడమే అవుతుంది. ఇతరత్రా ప్రజాస్వామ్యం గురించి చెప్పేమాటలు అబద్ధాలౌతాయి. సంస్థాన కాంగ్రెసు అటువంటి వ్యవహారంలో పాల్గొనజాలదు.

ఈ ప్రధాన కోణాలను సాధించేందుకూ, ఈ ప్రజాస్వామ్య విధానం వ్యవహారధోరణిని ఉద్ఘాటించేందుకే సంస్థానకాంగ్రెస్ పోరాటం ప్రారంభించింది. నిజాంప్రజలు చరయానికి తగినట్లు ప్రవర్తించి, దృఢనిశ్చయంతో, అపూర్వ సాహసంతో స్వాతంత్ర్యసమరం సాగిస్తున్నందుకు ఈ సంఘం గర్విస్తున్నది. ప్రజాస్వామ్య శక్తులన్నీ నేడు కాంగ్రెసుకు బాటగా నిలచివున్నాయి. లక్ష్యం సిద్ధించేవరకు సాగే సమరం విజయవంతమయి తీరకుండున్న విశ్వాసం ఈ సంఘానికి వున్నది.

బిల్వాడీప్రజల స్వాతంత్ర్యప్రకటన

బొంబాయి, డిసెంబరు 6: నిజాంలోని బీడ్ జిల్లా పరోడా తాలూకా బిల్వాడీ ప్రజలు స్వాతంత్ర్యం ప్రకటించి నిజాంతో సంబంధ బాంధవ్యాలు తెగతెంపులు చేసుకొన్నారు. వారు ఈ నిర్ణయాన్ని భారత ప్రధానమంత్రి జవాహర్లాల్ నెహ్రూకు తెలియచేశారట.

పప్పు దినుసుల కంట్రోలు తొలగింపువల్ల నిరుద్యోగము

మదరాసు, డిశెంబరు 8 : పప్పుదినుసులపై కంట్రోలు ఎత్తివేసిన కారణమున ఇవన ఆఫీసులలో పప్పుదినుసుల కంట్రోలు వ్యవహారములకు సంబంధించిన పనులు చేస్తూ ఉంచిన దాదాపు 200 మంది నుంచి స్తాలు పనినుండి తొలగింపబడిరని తెలుస్తున్నది.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు

మదరాసు, డిశెంబరు 8 : ఆర్థికమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డిగారు డిశెంబరు 10 తేదీ ఉదయం విమానంలో గవర్నరుతో పాటు వాషింగ్టనుకు వెళ్లి 14 వ తేదీ మదరాసుకు అదే విమానంలోనే తిరిగి వస్తారు.

కీ॥ శే॥ మెట్లకోట సుబ్బారాయుడుగారు

పెనన, డిశెంబరు 4 : ఈశ్వరాధ్యాత్మికులు, ధర్మశాస్త్ర విషయజ్ఞులు శ్రీ మెట్లకోట సుబ్బారాయుడుగారు మొన్న స్వర్గస్థులయ్యారు.

ఇండియన్ సోర్సీసు

బెంగాల్ నాగపూర్ రైల్వే

ప్రయాణికుల లగేజీ బుకింగుకు, చేరుపట్టియు, పంపుపట్టీలు లగేజి, పార్సెల్సు ట్రాఫిక్ బాలూకా బుకింగుకు, నిర్వహణకు, విజయనగరము టౌనులో స్థాపింప నున్న పికే బుకింగు ఆఫీసు పనిచేయుటకు కొత్తగా నీలువేసిన టెండర్లు 19-1-48 తేది మధ్యాహ్నము 12 గంటల లోపుగా చేరునట్లు కలకత్తా, కిద్దర్‌పూర్, బి. ఎన్. రైల్వే, జనరల్ మేనేజరుగారి ఆఫీసుకు పంపవలెను.

2. కలకత్తా, కిద్దర్‌పూర్, బి.ఎన్.రైల్వే కాపియర్ గారికి రూ॥ 1/- చెల్లించి, సదరు రశీదుతో కలకత్తా, కిద్దర్‌పూర్, బి. ఎన్. రైల్వే, కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరుగారికి దరఖాస్తు చేసి నమూనాలు, పూర్తి వివరములుగల టెండరు ఫారములు సప్లయి చేయబడును.

3. కలకత్తా టెండరు ఫారములు, సదరు పొమ్ము కలకత్తా, కిద్దర్‌పూర్, బి. ఎన్. రైల్వే కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరుగారి పేర సరాసరి మనియార్డరు ద్వారా పంపవచ్చును టెండరు ఫారమునకు దరఖాస్తు చేయునప్పుడు దానితో సదరు మనియార్డరు రశీదు జతపరిచి పంపవలెను.

4. పొమ్ము చెల్లించిన తరువాత తిరిగి అది వాపసు చేయబడదు.

5. స్వయముగా సీల్డు టెండర్లు దాఖలు చేసినయెడల, జనరల్ మేనేజరుగారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ కారకు దాఖలుచేసి, తరువాత సదరు టెండర్లను, టెండరుదార్లు గాని, వారి ప్రతినిధులు గాని, డిప్యూటి జనరల్ మేనేజరు (వర్క్స్) గారి ఆఫీసు బయట వున్న టెండరు బాక్సులో వేయవలెను. పోస్టు ద్వారా పంపబడే సీల్డు టెండర్లు రిజిస్టరు కవరులో పంపవలెను.

6. లోగడచేరిన టెండర్లు నిరాకరింపబడినవి. సదరు టెండరుదార్లుగూడ టెండరుఫారముల నిమిత్తము నిర్ణీతరుసుము చెల్లించి తిరిగి దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

7 తక్కువ టెండరును గాని మరియే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత దిగువ సంతకదారుకు లేదు. అట్లు నిరాకరించుటకు ఎట్టి కారణములును తెలుపబడవు.

జనరల్ మానేజరు.

శుభ్రపరము

"చిత్రకోట్ అర్థమా రిలీజింగ్ జూజీ." శుభ్రపరమున ఒక్క పైసాకూడా ఇవ్వకుండా. 27-12-47 పూర్తివరకు తీసుకోవలెను. తాబేలు ఇంగ్లీషులో వ్రాయుడు
SHRI MAHATMA NAGA BABA,
[illegible] P. O. CHITRAKOT. U.P.



పరిమార్కు కాగితములు

క్రీమ్ లైడ్

ఫుల్‌స్కాప్ 10 పౌ॥ అంతపైగా
పౌను 1-కి రు 0—7—5
(కంట్రోల్డు మిల్లు రేటు)

బెంగాల్ పేపర్ మిల్ కం॥ లి

మేనేజింగు ఏజంట్లు:

బామర్ లారీ అండ్ కంపెనీ, లిమిటెడ్.
103, క్లయివు వీధి, కలకత్తా
ఏజంట్లు: మెసర్సు విల్సన్ అండు కంపెనీ,
5/8, జహాంగీర్ వీధి, జి. టి. మదరాసు.



హింద్ సైకిల్సు లిమిటెడ్ వారిచే తయారు చేయబడుచున్నవి.
మదరాసు రాజధాని సోల్ ఏజంట్సు (సంస్థానములు సహా)
తిరుపు ట్రేడింగ్ కంపెనీ పాంకర్, తిరువనవల్లి. కా॥ 11, బ్రాడ్వే - మదరాసు.
నెం. 18, సిల్వర్ జూబిలీ పార్కురోడు, బెంగుళూరుసిటి.

ప్రకటన

ఎయిర్ సిలన్

మీద

ప్రయాణము చెయ్యండి.

కంకేసంతురైకు మధ్య మజిలీతో కొలంబో, మద్రాసుల మధ్య 1947-వ సం॥ డిశంబరు 10-వ తేది బుధవారమునుండి నిర్ణీతమైన విమాన సర్వీసు నడపునట్లు సిలోన్ గవర్నమెంటు ఎయిర్ లైన్సువారు సంతోషముతో ప్రకటించుచున్నారు.

షెడ్యూలు: రుసుములు.

శుక్రవారం మైంటేబిలు ప్రకారము సోమ, బుధ, శుక్ర, శనివారములలో సర్వీసు నడుపబడును.

దిగువకు				ఎగువకు	
08.00 A. M.	వదలుట	కొలంబో	చేరుట	4.00	P. M.
09.15 ,,	చేరుట	కంకేసంతురై	వదలుట	2.45	,,
09.35 ,,	వదలుట	కంకేసంతురై	చేరుట	2.30	,,
11.05 ,,	చేరుట	మద్రాసు	వదలుట	1.00	,,

రుసుములు

కొలంబో	...	కంకేసంతురై	...	రు 35/-
కొలంబో	...	మద్రాసు	...	రు 85/-
కంకేసంతురై	...	మద్రాసు	...	రు 50/-

(ఒక్కొక్క ప్రయాణీకునకు ఉచితముగా తీసుకొని పోవలసిన సామాను బరువు 44 పౌనులు) ఇనకు రవాణా రేట్లు కోరినచో పంపబడును.

ప్రయాణీకులు & సరకుల బుకింగులు :—

కొలంబో: హెడ్డాఫీసు, సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు, (టెలిఫోను నెం. 3577) లోటస్ రోడ్డు, ఫోర్టు, కొలంబో - 1.

జాఫ్నా: నెం 11, విక్టోరియా రోడ్డు, జాఫ్నా.

మద్రాసు: ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్, ఎయిర్వేస్ హౌస్, మౌంట్ రోడ్డు, మద్రాసు. (టెలిఫోను నెం. 84344)

(ఎయిర్ సిలన్‌కు చీఫ్ ట్రాఫిక్ ఏజంట్లు)

స్పెషల్ ప్యాసింజరు కోచ్:—కొలంబో, జాఫ్నా, మద్రాసులలోని విమానాశ్రయములనుండి ఇనకు పాకేజీలు స్పెషల్ ప్యాసింజరు కోచ్ ఏర్పాటుచేయబడును.

ఎయిర్ సిలన్‌కు చీఫ్ ట్రాఫిక్ ఏజంట్లు:

ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్

9, మౌంట్ రోడ్డు, మదరాసు.

ఫోను: 84344. గ్రామ్సు: AIRAID.

కొలంబోలో మరూడా

కిన్నెమూరా హోటల్. విమానాశ్రయము,
ఫోను: 86194. ఫోను: 80781/3 Extn -32.

ADS

దిగ్విజయముగ నడచుచున్నది
శ్రీ వెంకట్రామా పిక్చర్సువారి
ప్రథమ కానుక
అద్దంకి, జయమ్మ నటించిన
బ్రహ్మరథం
దర్శకుడు: చిత్రపు నారాయణమూర్తి.
10-12-47 నుండి 7-వ వారము
ప్రదర్శింపబడుచున్న కేంద్రములు
బెజవాడ — లక్ష్మి | విశాఖపట్టణం — పూర్ణ
గుంటూరు — న్యూసిటి | విజయనగరం — పూర్ణ
రాజమండ్రి — మినర్వ | తెనాలి — రత్న
కాకినాడ — మెజస్టిక్
12-12-47 నుండి 6-వ వారము
ఏలూరు - గోపాలకృష్ణ. మచిలీపట్నం - బృందావన్.

ఆంధ్ర విడుదల:
పూర్ణా పిక్చర్సు, గాంధినగరం, బెజవాడ.

నశ్యములో నాణ్యమైనది పట్టిం నశ్యమే!
అందులో శ్రేష్ఠమైనది
అప్పాదురై నశ్యము!
45 సంవత్సరములుగ ప్రఖ్యాతి పొందిన నశ్యము.
ఏ. అప్పాదురై మొదలియార్ & సన్
నశ్యం వ్యాపారస్తులు, పోస్టుబాక్సు, నెం. 189.
55, ఆచారప్పన్ వీధి, — మదరాసు 1.

అలసిన నరములను
సేద తీర్చుటకు



ప్యాసింగ్ షో
ఒకటి కాల్చండి

కోతలు, గాయములు, చర్మవ్యాధులకు
క్యుటికూరా కావాలి
తేమంగా వుండడంకోసం ప్రతీచర్మ వ్యాధికి క్యుటికూరా అయింటుమెంటు వాడండి. దాని శమనపరచే విమనివారక స్వభావం, మంటను తగ్గిస్తూ, చర్మతత్వరో గ్యాన్ని శీఘ్రంగాయిచ్చును.



క్యుటికూరా ఆయింటుమెంటు
CUTICURA OINTMENT

"ఆంధ్రనాటక పితామహు"నికి శాశ్వత స్మారక చిహ్నం

"నాట్యకళాప్రపూర్ణు"నికి స్మారక గౌరవం

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, డిసెంబరు 5: "ఆంధ్రనాటక పితామహుడ"ని సార్థకనిరుదు పడసిన కీ॥ శే॥ ధర్మవరం రామకృష్ణమాచార్యులు గారికి, వారి మేనల్లుడు, అప్రతిమానభావ ప్రకటనా దక్షుతకు ప్రఖ్యాతివహించిన "నాట్యకళాప్రపూర్ణ" బిరుదాంకితుడు స్వర్గీయ తాడిపత్రి రాఘవాచార్యులు గారికి, ఆంధ్రావని కృతజ్ఞతాపూర్వకముగ, తగిన శాశ్వత స్మారకచిహ్నములను నెలకొల్పుటకు సంపూర్ణభాధ్యత వహించవలెనని, నిన్న స్థానిక స్మారకోత్సవ సభలో పురప్రముఖులు పలువురు విజ్ఞాపన చేశారు.

ఆంధ్ర యువజనసంఘ యాజమాన్యమున స్మారకోత్సవము జరిగెను. వీరశైవ కాలేజీ ప్రధానాచార్యుడు చాయప్పగారు అధ్యక్షత వహించుచు, గొప్ప జాతీయ నాటకశాలను బళ్లారిలో తగినచోట నిర్మించుటకుగాను లోగడ రూ 20,000 లను సేకరించితిమని చెప్పారు.

బెస్సైలెట్ కమీషనర్ కప్పగంతుల సుబ్బారావుగా ఉపన్యసించుచు, ఆంధ్రదేశే కాక కర్ణాటకులుకూడ స్మారకనిధిని సేకరించవలెననీ, ఒక లక్షరూపాయలైన కావలెననీ అన్నారు. సంజీవమూర్తికవి, దొడ్డినగౌడు, బి. కె. గురురాజరావు, అనుముల సుబ్రహ్మణ్యం, యన్. ఆర్. గోపాల చెట్టిగార్లు కీర్తిశేషుల ప్రతిభను కొనియాడుచు, మహస్యపించారు.

శంకరయ్యగారి అంత్యవందనార్పణతో సమావేశం ముగిసెను.

ధర్మవరంలో ఈనెల 4 వ తేదీ నాట్యకళా ప్రపూర్ణ శ్రీ రాఘవగారి స్మారకనిధి సహాయార్థం స్థానిక నాటక కళాభిమానులు 'రేవతి' అను నాటకంప్రదర్శించారు. (స్వ. వి)

ఏలూరు మునిసిపలు కాంగ్రెసుపార్టీ విభేదములు

సమాధానమునకు రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శికృషి

ఏలూరు, డిసెంబరు 5: ఏలూరు మునిసిపలు కాంగ్రెసు పార్టీలోని విభేదములను సమాధాన పర్చే నిమిత్తం రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు నిన్న యిక్కడకు వచ్చారు. వారు నిన్న సాయంకాలం పార్టీ సమావేశమొకదానిని, ప. గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లతో సమావేశపర్చారు. సమావేశ ఫలితంగా, పార్టీలో విభేదాలు సమసినాయనీ, సభ్యులందరూ పరస్పర సహకారంతో పనిచేస్తామని వాగ్దానం యిచ్చారనీ తెలియుచున్నది. (స్వ. వి)

ఏలూరు బస్సు కార్మికుల సమ్మె

ఏలూరు, డిసెంబరు 5: గతనెల 17 నుండీ సమ్మె సాగిస్తున్న శ్రీ సీతారామాంజనేయ మోటారు సర్వీసు కార్మికులకూ మేనేజిమెంటుకూ సమాధానం కుదిరింది. ఆ సర్వీసు కార్మికులు ఈ ఉదయం పనిలో జేరారు. యజమానులు మామూలు జీతాలు యిచ్చేందుకునూ, ఎవరినీ సమ్మెకారణంగా నిర్బంధ చర్యలకు గురిచేయకుండుటకూ అంగీకరించారు. కార్మికులుకోరిన ఇంటరిమ్ రిలీఫ్ విషయంలో, ఏలూరు బస్సు డివిజనలు మేజస్ట్రేటుగారు ప్రానికూలను మంజూరు చేసినందున, ఆ విషయం న్యాయస్థానానికే వదలుటకు నిశ్చయించారు. వెంకటేశ్వర మోటారు సర్వీసు కార్మికులసమ్మె ముగియలేదు. (స్వ. వి)

ఎయిడెడ్ స్కూల్ మానేజర్ల యూనియన్ రాయబారం

కర్నూలు, డిసెంబరు 6: ఈజిల్లాలోని ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూల్ మేనేజర్ల యూనియన్‌వారు యీనెల 15,16, లలో మదనపల్లి విద్యామంత్రి గారికడ్డకు రాయబారం పోవుచున్నారు. మిగతాజిల్లాలలోని మేనేజర్ల యూనియన్‌లకూడ త్రిశంకులను పంపవలసిందనీ, 15 వ తేదీ ఉదయం 8 గంటలకు వెంకట్రావు అండుకో 1. సి. అండ్ సర్వసభ్యులు, జి. టి మదరాసులో కలియవలె నని కర్నూలుజిల్లా ఎయిడెడ్ స్కూల్ మానేజర్ల యూనియన్ కార్యదర్శి జి. సాలమన్ గారు వ్రాస్తున్నారు.

అనకాపల్లి గ్రంథాలయ వార్షికోత్సవం

అనకాపల్లిలో శ్రీ గౌరి గ్రంథాలయ చతుర్థ వార్షికోత్సవము నవంబరు 30 తేదీన శ్రీముది గంటి జగన్నాథశాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను. శ్రీ దేశిరాజు కృష్ణశర్మ, దివాకర్ల వెంకటావధానిగార్లు ఉపన్యసించి వి. చంద్రశేఖరంగారు, మహాత్మా గాంధీ, మాలవ్యాగార్ల వేషములను ధరించి రమ్యముగా హాస్య ప్రదర్శనము గావించిరి.

బెంగాలులో రైళ్లు ఢీకొన్నవి

కలకత్తా, డిసెంబరు 8: నిన్న మధ్యాహ్నం సిలిగురినుంచి బయలుదేరిన ఉత్తర బెంగాలు ఎక్స్‌ప్రెసు ఇవాళ ప్రొద్దున 4 గం. 55 నిముషాలకు కాంగ్రెసుపరాపద్ద ఒక గుడ్సుబండితో ఢీకొన్నది. ఈ ప్రమాద ఫలితంగా 7 గురు మరణించారనీ, 39 మంది గాయపడ్డారనీ తెలుస్తున్నది. మరణించినవారి శవాలలో గార్డు శవంకూడా కనిపించింది. ఎక్స్‌ప్రెసు ఇంజను, టపాలుపెట్టె, సామాన్లుపెట్టే పెట్టెలు, రెండూ పట్టాలు తప్పి పడిపోయినవి. గుడ్సుబండీ బ్రేక్ వాన్ నుగ్గు నుగ్గు అయి పోయింది. ప్రమాద హేతువు తెలియలేదు.

తిరుపతి నీటి సరఫరా ప్రణాళిక

తిరుపతి, డిసెంబరు 2: ఈ పట్టణంలో నీటి సప్లయికొరకు తగూరు చేయబడిన ప్రణాళికను డిప్యూటి శానిటరీ ఇంజనీరు శ్రీ ఆర్. లక్ష్మణయ్యరుగారు పరిశీలించి త్వరలో ప్రణాళిక అమలు జరుపుటకు తగు ఏర్పాటు చేయబడునని చెప్పారు.

ఈ పట్టణ రేవనింగు సలహా సంఘము వారు శ్రీ పి. ఎస్. శ్రీనివాసులు నెట్టిగారి అధ్యక్షతను సమావేశమై ప్రస్తుతం ప్రజలకిస్తున్న రేషన్ చాలదనీ యికమీద 10 ఔన్సుల బియ్యం, 2 ఔన్సుల యితర ఆహార ధాన్యాలు యివ్వవలసిందనీ ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

చిత్తూరుజిల్లా ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశము శ్రీ జి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను యిటీవల యిక్కడ జరిగెను. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎ. సి. రాఘవన్‌గారు ఎన్నికయారు. ప్రాథమిక ఉపాధ్యాయుల విషయమై ప్రభుత్వ కర్తవ్యమునుగురించి అనేక తీర్మానాలు చేశారు. (స్వ. వి.)

తెనాలి మునిసిపల్ కాంగ్రెస్ సభ్యుల సభ

తెనాలి, డిసెంబరు 5: ఈపట్టణ మునిసిపాలిటీలోని కాంగ్రెస్ సభ్యులు శ్రీ పాతూరి సుబ్బయ్యగారి అధ్యక్షతను నిన్న సమావేశమయ్యారు. పదిమంది సభ్యులుమాత్రమే హాజరయారు. ఉపప్రధాని వెంకటరామయ్య, యల్లావుల వెంకటకంచి వరదరాజులుగార్లను (వీరు స్వతంత్రులుగా పోటీచేసి గెల్చారు) కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొనుటకు అంగీకరించుట తీర్మానించారు. రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ ఆదేశాను సారం క్రమశిక్షణను పాటించగలమని తీర్మానించారు. (స్వ. వి.)

అర్చకుల మాన్యాలకు పట్టాలివ్వాలి

కృష్ణాజిల్లా అర్చకసంఘ తీర్మానం

బెజవాడ, డిసెంబరు 1: 1927 సం॥ నాటికి అర్చకుల స్వాధీనంలో ఉన్న భూములను అర్చకుల మాన్యాలుగా పరిగణించాలనీ, వాటికి ఉచితంగా పట్టాలిప్పించాలనీ, గత వారంలో శ్రీ ఎ. గోవిందాచారి (ఎం. ఎల్. సి)గారి అధ్యక్షతన జరిగిన కృష్ణాజిల్లా అర్చకసంఘ మహాసభలో తీర్మానించారు. అర్చకులకు హానికరముగా ఉన్నది కాబట్టి హిందూ దేవాలయ ధర్మాదాయ చట్టములోని 78 సెక్షనును తొలగించాలనీ, దేవాలయ యీనాములను ఎస్టేటు భూమి చట్టములో చేర్చాలనీ అర్చకుల మాన్యాలపై అర్చకులకు హక్కుయిచ్చి, వాటిమీద వైత్వారీ పద్ధతిని శిస్తువసూలు చేయాలనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.) గారు మహాసభను ప్రారంభించారు. యీనాముల ఫుట్టుపూర్వోత్తరాలను గురించి శ్రీ దీవి నంగాచార్యులుగారు ఉపన్యసించారు.

నర్సాపురం తపాలాసంఘ ఎన్నికలు

నర్సాపురం, డిసెంబరు 4: చెన్నరాష్ట్ర పోస్టుమెన్ అండ్ లోయర్ గ్రేడ్ స్టాఫ్ నర్సాపురం బ్రాంచి యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ పొన్నపల్లి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగెను. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగా పొన్నపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా, పి. హెచ్. అప్పలస్వామి, పి. వెంకటరత్నం, వి. వెంకటస్వామి, టి. మానసింగుగార్లు ఎన్నికయారు. (స్వ. వి.)

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 6: మధ్య యుగపు నిరంకుశతను ఎదుర్కొని స్వాతంత్ర్యము సంపాదించాలని హైదరాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిలు సమావేశములో తీర్మానించారు. భాగ్యశాలియుత ప్రభుత్వస్థాపన జరగవలెనన్న కోరికను బలపరుస్తూనూ, ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వము రాజీకి సంసిద్ధ పడవలదని ప్రజలను హెచ్చరిస్తూనూ తీర్మానించారు. (యు. ప్రె.)

స్వార్థపరుల మాటలతో తప్పుదోవన పడకండి

సిక్కులకు పాటియాలా బల్దేవ్‌సింగ్‌గారల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 7: నియమనిధ్రహాలతో ప్రవర్తించవలసిందనీ, స్వార్థపరుల మాటలు విని తప్పుదోవన పడవద్దనీ, పాటియాలా మహారాజాగారునూ, సర్దార్ బల్దేవ్ సింగ్ గారునూ నేడుబంగ్లా సాహెబ్ గురుద్వారంలో జరిగిన దర్బార్‌లో ఉపన్యసిస్తూ సిక్కులకు విజ్ఞప్తిచేశారు. దేశ శ్రేయస్సుకై సిక్కులు హిందువులతో కలిసి పనిచేయవలెనని ఉభయులు ఉద్బోధించారు.

పాటియాలా మహారాజాగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"ఇది ఆవేశ పరవశాలకు ఉద్వేగానికి సమయంకాదు. మన వర్గానికి చిరస్థాయిగాఉండే ప్రయోజనాలను సాధించడముఎలాగు? అన్న విషయం గురించి మనం అందరూ శాంతంగా సాంతంగా ఆలోచించాలి. మనకు ఇటీవల తగిలిన ఆఘాతాలకు లెక్కలేదు. అనేక బాధలు అనుభవించాము కాని ఈ విషమ సమయంలో మనం ఉద్రేకానికి లోనయినట్లయితే ఇప్పుడు అనుభవించిన ఉపద్రవాలకంటె ఘోరమైన ఆపదలను నెత్తిమీదికి తెచ్చుకున్నవారం అవుతాము. సంపూర్ణ సమైక్యమే సిక్కులకు ఈనాడు పరమప్రధానమైన లక్ష్యంగా ఉండాలి. తమతమ అభిప్రాయభేదాలను విస్మరించి ఏకపతాకచ్ఛాయను సిక్కులందరు కలిసికట్టుగా నిలబడినచో, తమ అస్తిత్వానికే ప్రమాదం వాటిల్లగలదు. విభిన్న రాజకీయ దృక్పథాలు, భిన్నవిధానాలు గల సిక్కులను అందరినీ సమావేశపరచి, ఉద్యమానికి ఒక ఏకాగ్రత కల్పించడమే దర్బార్ స్థాపించడంలో ఉన్న ముఖ్యోద్దేశ్యం. మీరు కాంగ్రెసు కార్యకర్తగా గాని, అకాలీసేవకులుగా గాని సిక్కువర్గాన్ని ఉద్ధరించలేరు సిక్కువర్గాన్ని ఉద్ధరించాలంటే మీరు 16 అణాలసిక్కులుగానే పనిచేయాలి.

దర్బారు ప్రజాస్వామికసంస్థ. సిక్కువర్గములో కొంతమంది యావత్తు అధికారాన్ని కుక్షిక్షత తీసుకోవడానికి తంత్రాలు పన్నుతున్నారు. అధికారం యావత్తూ ఏ ఒకవర్గంయొక్కగాని ఏ ఒక వ్యక్తియొక్కగాని చేతుల్లో కేంద్రీకరించబడడానికి సిక్కు ప్రజాసామాన్యం సహించదు. సిక్కులు ముస్లిం శత్రువులని కొందరు అంటున్నారు. ఇది చాలా దురభిప్రాయ. మామీద దెబ్బ పడ్డది; మన్నుదిన్న పాములాగా నేలగరచి ఊరుకోక, ఆదెబ్బకు ఎదురుదెబ్బ తీశాము. దుష్టశిక్షణకు శిష్టరక్షణకు మేము ప్రాణాలు విడవడానికైనా సంసిద్ధమే. కాని తొందరపడి తప్పుద్రోవ తొక్కకూడదు. మున్ముందు పశ్చాత్తాప పడవలసిన అవసరం కలుగకుండా ముందు వెనకలు ఆలోచించి జాగ్రత్తగా మనం ప్రవర్తించాలి. హిందువులకు సిక్కులకు మధ్య పొరపాటులు పెట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఈనాడు సిక్కులను ఎదుర్కొంటున్న ఆపత్తు పరంపరలో ప్రథమ ప్రమాదం ఇదే. శతాబ్దాల తరబడిగా ఇరుగుపొరుగున కలిసిమెలిసి జీవించిన హిందువులు సిక్కులు ఇప్పుడు కొత్తగా కయ్యాలు పెట్టుకోడానికి హేతువు ఏమీలేదు." రక్షణ శాఖామంత్రి బల్దేవ్ సింగ్ ఇలా సంక్షేపంగా ఉపన్యసించాడు:

ఆగస్టు 15 వ తేదీ అదిగా సిక్కులు అమితకష్టాలు అనుభవించారు. సిక్కులకు పాకిస్తాన్ ప్రాంతాలనుంచి ఖాళీచేయడం త్వరలోనే పూర్తి అవుతుంది. ఈ శరణార్థులను పునరుద్ధరించడం, సిక్కు ప్రజానీకం అంతా ఏకమై నడుములకట్టుకుంటేనే సాధ్యపడుతుంది. పంజాబు హత్యాకాండకుసిక్కులే కారకులనిప్రపంచాన్ని మోసపుచ్చడానికి, అంతులేని విషప్రచారం జరుగుతున్నది. కాని నిజం నిలకడమీద బైటపడక మానదు. ఇటువంటి ప్రచారం నిరాధారమైనదని సిక్కులు తమ ప్రవర్తనలో అనుక్షణమూ నిరూపించాలి. సిక్కు వర్గానికి పాటియాలా మహారాజా చేసిన మేలు అపారమైనది. మనవర్గం అంతా వీరికి ఋణపడిఉన్నది."

కొన్ని ఎస్టేట్లలో శిస్తుల వసూళ్ళు

చెన్నపురి, డిసెంబరు 8: వెంకటగిరి, మందసా, విజయనగరం, పిఠాపురం మొదలైన అనేక ఎస్టేట్లలో శిస్తుబకాయిలను రైతులవద్దనుంచి దౌర్జన్యంగా వసూలుచేయుచున్నారు. శిస్తు తగ్గింపు బిల్లు చట్టమన్యోల్లంఘనే, సాధ్యమైనంత వరకు బకాయిలను, తగ్గింపు శిస్తులను వసూలు చేసుకొనవలెనని, జమీందార్లు అనేకులు ప్రయత్నించుచున్నారు. ఈ జమీందారులను నేటి ఉదయం శ్రీయుతులు వాణి లాలగోపాలకృష్ణయ్య, కృష్ణారావుగారలు, రాజస్వమంత్రిగారికి విన్నవించిరి. రాజస్వమంత్రిగారు 10 రోజులలో శిస్తుతగ్గింపు బిల్లు చట్టముకొనున్నదని చెప్పినా, పై విషయమై తిప్పక ఆలోచింతుమని చెప్పిరి.

THE National toothbrush
FOR NATIONAL DENTAL HEALTH
Natural Bristles
Scientific Shape
Patent Grip
Gay New Colours
Aryan
REGD.
ARYAN BRUSH CO. LTD. BOMBAY 14
Sole Agents:- KALAPI STORES BOMBAY 2



5,00,000 కండెలు
గట్టిదనమునకు, నమ్మకమునకు మెక్కువ పరీక్ష
80 నెంబరు వరకు.
చేయబడి మధుర మిల్సు నూట్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.
మధుర మిల్సు కంపెనీ లిమిటెడ్.
మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము
మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయము.
మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంటి నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.
మేనేజర్సు:
మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.
ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మిరాష్ట్రము లేదా సంస్థానములోని సెక్రటరీయిల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

డాక్టర్లు ఎల్లప్పుడు పేర్కొనుచు
వింకోలా
సుబ్రమైన టానిక్
స్టాండర్డ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
కలకత్తా

గిల్‌బర్ట్సు
అతిమూత్ర
నివారిణి
ప్రపంచ ప్రసిద్ధిపొందిన "Gilbert's Diabetes Cure" (జిల్బర్ట్సు డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని గొప్ప వైద్యశాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను చేరనీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యేవిధముగా ఆరోగ్యము, జీవితము పెంపొందునో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పక్షంరోజులకు పరిపోవును. పోస్టేజీతో ఇండియా అంతటను అమ్మబడును.
ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, పైనాబజారురోడ్, మదరాసు.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారిసన్సు
రాజమండ్రి (M.S.M.RY)
మా 250 రకముల శాస్త్రీయౌషధములును
మలనుభూతమందులనుమూర్ధంధములునుమావద్దను
మా ఏజంట్లుఅందరివద్దనుఎల్లప్పుడుసిద్ధముగనుండును
N B:- మనుతాంధ్రదేశమందు సుమారు 100 ఏజన్సీలుకలవు.

హీమాని
గ్లిసరైను సబ్బు
ప్రతిదినము స్నానము
సౌందర్య దోహదములలో
అగ్రగణ్యము.

హీమాని వర్క్స్, కలకత్తా

మద్రాసు రాజధానికి సోల్‌డిస్ట్రిబ్యూటర్లు:
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ,
23. నైనియప్పనాయకన్ వీధి. మద్రాసు.

NO LICENCE NEEDED

American MODEL PISTOLS

ఈ రివాల్వరును గురించి వేరే చెప్పవలసిన దేమియులేదు. ఇది అసలు అమెరికన్ పిస్తోళ్ళతో సరిసాటిగా ఆరుగుళ్ల ఆటోమాటిక్ రిపీటర్ కలదియై అమర్చబడియున్నది. ఇది భయంకరధ్వనిని, రవ్వలను వెడలించి, దొంగలను, హానికర మృగములను తరిమివేయును. పాటిలేని ఆత్మరక్షకసాధనము.
గుళ్లతో వెల నెం. 2222 రు. 6-8, 2333, రు. 7-13-0. 4444 రు. 8-12 0 అదనపు గుళ్లు 4 డజన్లు రు. 5/- హోలిబెల్టు రు. 5/- లూబ్రికేటింగు ఆయిల్‌బుడ్డి 1 కి రు. 1-4-0.

UNITED TRADERS,
P. B. No. 243 Cawnpore

గావియీతగ్రంథకర్తగారి
రసాయన చూర్ణ
నిత్య యౌవనమునకు
40 రోజులకు 10 తు. ప్యాకెట్టు 10-0-0 పూర్తి
20 — 5 — 5-8-0
10 — 2½ — 3-0-0
గావియీతగ్రంథకర్తగారి
దివ్య ఔషధాలు
మొండి వ్యాధులను ఖండించును.
యోగి, యస్. వి. ఆచార్య,
శింగరాయకొండ, నెల్లూరు జిల్లా
ఆంధ్రదేశమునందు ముఖ్య నగరములలో ఏజంట్లు గలరు

Children's THROATS
NEED SPECIAL PROTECTION IN COLDS

బిడ్డలు ముఖ్యంగా జలుబు, దానివల్ల యేర్పడు దగ్గు, కొంతు గాచుకొనుట, ముక్కులు బిగియుట మొదలగు అవస్థలకు శీఘ్రంగా లోనగుదురు. జలుబు చిహ్నం కనబడటంతోటే, టుసనాల్ వాడుము అది విరపాయకరమైన అమోఘమగు చికిత్స. దాని రుచి గూడా బిడ్డలకు యిష్టంగావుండుము

TUSSANOL for COUGHS
MARTIN & HARRIS LTD., CALCUTTA

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street G. T. Madras

నోటీసు

బెంగాల్ నాగపూర్ రైల్వే

ప్రయాణపు రుసుములు, గుడ్సు, బార్గు ఛార్జీలలో 1948 సంవత్సరం జనవరి 1 వ తేదీనుండి మార్పులు

1947 వ సంవత్సరం నవంబరు 20 వ తేదీన కాన్‌స్టిట్యూయంట్ అసెంబ్లీలో రైల్వే బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భమున గౌరవనీయులైన రవాణాల మంత్రిగారి ఉపన్యాసము వినవలసిన దిగువ చూపిన యీ రైల్వే నోటీసు. 1947 సంవత్సరపు స్పెషల్ ఫారిన్ రెవెన్యూ సర్చార్జీలలో చేర్పులు, రుసుముల మార్పుల వివరములు ప్రకటింపబడియున్నవి

		ప్రతి 1 కి ధర
ప్రయాణీకుల రుసుములు	నెం. 5-C	6 అణాలు.
గుడ్సు రేట్లు	నెం. 5-D	8 అణాలు.
బార్గు రేట్లు	నెం. 5-E	8 అణాలు.

పైన తెలిపిన ధరలకు దిగువ సంతకము చేసిన ఆఫీసులలోను, కలకత్తాలోని ఎన్ ఎస్ నేడ్ మాన్షన్సు బుక్కింగ్ ఆఫీసులోను ప్రయాణపు రుసుములు దొరకును.
స్టేషన్ మాస్టర్లనుండి వివరములు గూడ లభించును.

కమర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

చేతితో పనిచేయు పోర్టబుల్ పంపులు

క్రొత్తవి, వాడనివి, బ్రిటిష్ రకము, డబుల్ యాక్టింగ్, సింగిల్ సిలిండర్, పాజిటివ్ యాక్షన్ పంపులు, టిప్టన్‌లోని లీ హౌల్ అండ్ కంపెనీ లిమిటెడ్ వారివి, వెంటనే డెలివరికి దొరకును. కోటూ - ఎట్టెగార్డనర్ టిల్లింగ్ యూనిట్లు వెంటనే డెలివరికి దొరకును. వివరములకు:

British & Eastern Engineering Co
Khaleeli Mansions, Mount Road,
Madras2, (Grams : " Briteast "

సంవత్సర (1948) ఫలాలు

పశు - భూక్షేత్రములను - గోచారమును సమన్వయించి - మాసఫలములు రు. 5-0-0. వార ఫలమును రు. 10-0-0. దినసూచిక (Daily Guide) రు. 25-0-0 జాతకచక్రమును - లేక జన్మనక్షత్రమును పంపవలెను.

రావినూతల ఆంజనేయులు,
జ్యోతిష్కులు - కావలి (నెల్లూరుజిల్లా)

ఉబ్బసం మందు

చిత్రకోట (బస్తరు) అద్భుతమైన (రిజిస్టర్డు) 27-12-47 పౌర్ణమినాడు ఒకమోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Sri 108 Guru Mahraj Kalikamliwale
Aurvedashram, P. O. Chitrakot, U.P.

ఉబ్బసం మందు

ఈ చిత్రకోట కొండమూలికను పౌర్ణమినాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

SHRI CHITRAKUT DAMANASHAK
AYURVEDIC SIDH SEWA ASHRAM
P.O. CHITRAKOT (Banda) U P

శ్రేష్ఠమైన రకము! చౌకధర!!

నిప్పుపెట్టెలు

మంచికమిషనుతో "స్టాండర్డ్" మరియు "కా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు

SOUTHERN INDIA
MATCHES MFG. CO.,
(Regd.) CLOSEPET

డా॥ హబీబుల్లా హత్య కేసు విచారణ

చెన్నపురి, డిసెంబరు 8: డా॥ హబీబుల్లా హత్యకేసులో సాక్షుల విచారణ నేడు చీఫ్ ప్రెసిడెన్సీ కోర్టులో ఆరంభమైనది. డా॥ హబీబుల్లాను అక్టోబరు 14 వ తేదీ రాత్రి హత్యచేసినవారని కాశి, దాసు అనువారిపైనా, హత్యలో సహాయపడినారని యస్. యస్. నథానియల్, అయ్యాపిళ్లై, గోవిందపిళ్లై అనువారిపైనా నేరములు మోపబడినవి.

ప్రాసిక్యూషన్ కేసు వివరాలను సీనియర్ అసిస్టెంటు క్రౌన్ ప్రాసిక్యూటర్ జె. యస్. ఆస్టీనియన్ తెలిపిరి.

జనరల్ ఆస్పత్రిలో దొంగతనాలు, లంచాలు ప్రబలంగా ఉన్నట్లు డా॥ హబీబుల్లాకు ఫిర్యాదులు చాలాచేరినవి. ఫిర్యాదులను విచారించుటకు డా॥ హబీబుల్లా ఇద్దరు నర్సులను నియమించినారు. మొదటి ఇద్దరు నర్సులు మద్దాయిలూ నర్సులను అనేక చిక్కులు పెట్టినారు. అక్టోబరులో నిందితులపై ఫిర్యాదులు సర్జన్‌జనరల్‌కు పంపబడినందువల్ల డా॥ హబీబుల్లాను విచారణ చేయవలెనని సర్జన్‌జనరల్ ఉత్తరువు చేసినారు. డా॥ హబీబుల్లా కొందరు కంట్రాక్టర్లను అక్టోబరు 14 వ తేదీని విచారించి వారిని తిరిగి రమ్మని చెప్పినారు. మొదటి ఇద్దరు నిందితులూ తమ నౌకరీలకు భంగం కలుగుచున్నదనే భయంతో డాక్టరును హత్యచేయ నిశ్చయించినారు. మిగతా ముగ్గురు నిందితుల సహాయమును, అప్రూవరు దొరస్వామి సహాయమును వారు తీసుకుని రాత్రి డాక్టరును హత్యచేసినారు.

దొరసామిని, గోవిందపిళ్లేను డాక్టరు వసతిగృహం ముందు కాపలా వుంచినారు. కాశి, దాసులు ఇనప పలుగులు తీసుకుని పైప్ ఎక్కి డాక్టరు పడక గదిలో దూరినారు. తరువాత తలలు దెబ్బలు, మూలుగు దొరసామికి వినిపించినవి. తరువాత ఇద్దరూ దిగివచ్చి కూవంనదిలో స్నానంచేసినారు.

యం. శేషాచలం అను డ్రాట్స్‌మన్ ప్రాసిక్యూషన్ తరపున మొట్ట మొదట వాఙ్మూలమిచ్చినాడు.

పడక గదిలో తీగెలు అడ్డుగా అల్లబడిన కిటికీ ఏదైనా వున్నదా అని మద్దాయి తరపు వకీలు ప్రశ్నించగా ఈ ప్రశ్నే అనవసరమని మేజస్ట్రేటు త్రోసివేసినారు. మద్దాయి కిద్దరూ కిటికీ గుండాతప్పించుకుపోయినట్లు ప్రాసిక్యూషన్ తెలుపుటలేదనీ, మద్దాయిలు, హత్య అనంతరం పడకగది పక్కనున్న స్నానాల గదిగుండా మెట్ల గదికి వెళ్లి అక్కడనుంచి మెట్లుదిగి పారిపోయినట్లు తెలుపుచున్నదనీ ప్రాసిక్యూటర్ చెప్పిరి. స్నానాలగదిలో ఎవరో పొంచి యుండవచ్చునని మద్దాయిల తరపు వకీలు చెప్పినారు. డ్రాట్స్‌మన్ స్నానాల గదిలో నెత్తుటిమరకలు లేవని తెలిపినాడు.

తరువాత డాక్టర్ శేవమును ఫోటో తీసిన ఫోటో గ్రాఫర్ సాక్ష్యమిచ్చినాడు. ఈ పైన ప్లవర్ బజార్ పోలీసు సబిన్‌స్పెక్టర్ దొరస్వామి సాక్ష్యమిచ్చినారు.

అక్టోబరు 15 తేదీ వుదయం 8-50 కు టెలిఫోన్‌ద్వారా డా॥ హత్య కాడినట్లు తెలియగానే కొందరు పోలీసులతో ఆప్పటికి సబిన్‌స్పెక్టర్ వెళ్లినారు. గదిలో డాక్టర్ ప్రక్కన మెదటి ముద్దాయి నిలబడివున్నాడు. డాక్టర్ తలక్రింద నెత్తురు తడిసిన తలగడవున్నది. నేల పైనా, మంచంపైనా స్నానాలగదిలోనూ నెత్తురున్నది. మెట్లగదిలోపల గడియవేసి ఉన్నది ఇక్కడ మేజస్ట్రేటు ప్రశ్నకు ప్రాసిక్యూటర్ సమాధానమిచ్చుచూ, హంతకులు హత్య అనంతరం స్నానాల గదినుండా మెట్లగదికివెళ్లి అక్కడనుంచి మెట్లుదిగి పారిపోయినారనీ, అప్పుడు మెట్ల గదినద్ద తలుపుతీసివున్నదనీ, వుదయం శవం దగ్గర నిలబడిన మొదటి ముద్దాయి ముందుగా ఎవరూ గమనించకుండా మెట్లగది తలుపు లోపల గడియవేసినాడనీ ప్రాసిక్యూషన్ వాదమైనట్లు చెప్పినారు.

స్నానాలగదిలోనూ, మెట్లపైనా నాహూడా నెత్తుటి మరకలున్నవని సబిన్‌స్పెక్టర్ చెప్పినారు. నెత్తుటిలో అడుగుజాడలు మాత్రంలేవు.

అనంతరం గదిలోకి ఎవ్వరినీ అడుగుపెట్టనివ్వవద్దని పోలీసులను కాపాలాఉంచి సబిన్‌స్పెక్టరు మొదటి ముద్దాయిని ఆఫీసుకు తీసుకుపోయి అతడివద్ద స్టేట్‌మెంటు తీసుకొన్నాడు. తరువాత పరిశోధన ఆరంభమైనది. తిరిగి సబిన్‌స్పెక్టరు డాక్టరు గదికివెళినారు. శవం పరిశోధనకు ఒప్పగించబడింది.

మధ్యాహ్నం డాక్టరు ఇంటిలో వంట చేయు షేక్ అహ్మద్‌ను విచారించినారు. నేటికి విచారణ ముగిసినది.

ప్రకాశం పంతులుగారి పరిశీలన

చెన్నపట్నం, డిసెంబరు 8: బుచ్చంపేట కొట్పల సందర్భంలో యూదార్థ నివాసులను తెలుసుకొనుటకు వెళ్లిన శ్రీ ప్రకాశం పంతులుగారు యీరోజు ఉదయం యిక్కడకురచ్చారు. వీరితో శ్రీ బి. ఎన్. సూర్తి, వట్టిపట్ల గంగరాజు (సెంట్రల్ ఎం. ఎల్. ఏ.) గారు కొట్పలు జరిగిన ప్రదేశానికి వెళ్లారు.

హిందీ పరీక్షా ఫలితములు

గుడివాడ, డిసెంబరు 7: నవంబరులో ఆంధ్రప్రాంత హిందీ ప్రచారసభ యాజమాన్యమున జరిగిన హిందీ పరీక్షలలో ఈ దిగువ ఉదహరించిన క్రమ సంఖ్యలుగల విద్యార్థులు ఉత్తీర్ణులైరి.

"ప్రథమ"

మొదటి తరగతి: 61.

రెండవ తరగతి: 1 నుండి 9, 12 నుండి 14, 17 నుండి 33, 35 నుండి 37, 39 నుండి 40, 42, 44, 46, 48 నుండి 51, 53 నుండి 56 58, 60, 62 నుండి 74, 76, 87 నుండి 88, 90 నుండి 93, 95, 98.

"మధ్యమ"

మొదటి తరగతి: 8 నుండి 10.

రెండవ తరగతి: 1 నుండి 7, 11 నుండి 15, 19 నుండి 22, 24 నుండి 25.

"ఉత్తమ"

రెండవ తరగతి: 1 నుండి 10, 12, 14 నుండి 17, 21 నుండి 22, 24 నుండి 27, 30, 32 నుండి 33.

"విశారద్"

రెండవ తరగతి: 2, 12, 28.

మూడవ తరగతి: 1, 3 నుండి 4, 6 నుండి 10, 13 నుండి 14, 16 నుండి 20, 22 నుండి 23, 25 నుండి 27, 29 నుండి 33, 42 నుండి 43, 48.

"భూషణ్"

రెండవ తరగతి: 1, 5 నుండి 6, 14 నుండి 17, 19, 22.

మూడవ తరగతి: 3 నుండి 4, 7 నుండి 13, 18, 23 నుండి 30, 32 నుండి 33.

'యానాదుల అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధతీసుకోవాలి'

యానాది మహాజనసభలో ప్రముఖుల ప్రసంగాలు

పొన్నూరు, డిసెంబరు 2: "ఆదిమ జాతులైన ఎరుక, యానాదులను నేరపు జాతిగా పరిగణింపబడుచున్నది. ఈవిధంగా ఒక జాతిని నేరపుజాతిగా పరిగణించుట అన్యాయమని తలచి ప్రజాప్రభుత్వము సి. టి. చట్టమును తొలగించింది. కాని యీ జాతులు పోలీసుల దౌర్జన్యాలకు గురి అవుతున్నారు. ఈ జాతుల నుద్ధరించవలెనంటే ప్రభుత్వం తనశ్రద్ధ తీసుకొని వారికి ఉచితవిద్య, వసతి మెదలగు సౌకర్యములు కల్పించవలెను. వారిని అన్నివిధాల పునరుద్ధరించుటకు ప్రయత్నించవలెను." అని శ్రీ వెన్నెలగంటిరాఘవయ్యగారు బాపట్ల, రేపల్లె, తెనాలి, గుంటూరు తాలూకాల యానాది మహాసభను ప్రారంభిస్తూ ఉపన్యసించారు. శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. యానాదుల పరిస్థితులను గూర్చి ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆలపాటి త్రిశూలపాణిగారు ఉపన్యసించారు. పామలపాటి వెంకటేశ్వర్లు, రావూరి వెంకటరత్నంగార్లు యానాదుల బాల బాలికల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నామనీ, ప్రభుత్వము, ప్రజలు తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు. దేశము సుభిక్షముగా నుండుటకు ఒక్క హరిజనోద్ధరణే చాలదనీ, ఆదిమ జాతుల అభివృద్ధికూడ అత్యావశ్యకమనీ సీతారామశాస్త్రిగారు ఉద్ఘాటించారు.

ఆదిమజాతుల అభివృద్ధి నిమిత్తం పూర్వ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీని పునరుద్ధరించి యానాదులకు బంజరుభూములు యిచ్చి, విద్యాసౌకర్యములను కల్పించవలసిందని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

నెల్లూరు హోటలువద్ద పికెటింగ్

నెల్లూరు, డిసెంబరు 6: ఈపురిలోని ఒక కాఫీహోటలువద్ద యీ నెల ఒకటినుంచీ పికెటింగ్ చేస్తున్న పాలవారు 7న హోటలుమీద వజాతీయపతాక కట్టుదునని యజమానిచెప్పుటచే పికెటింగు ఆపివేశారు. హోటలుమీద జాతీయపతాకం వేయలేదనీ హోటలులో హైదరాబాద్ ప్రజలసహాయనిధి వసూలు చేయనివ్వలేదనీ పికెటింగు జరిగినట్లు తెలిసింది. (స్వ. వి.)

రాయలసీమ విద్యార్థి యూనియన్ ఎన్నికలు

గుంటూరు, డిసెంబరు 6: రాయలసీమ విద్యార్థి యూనియన్ సమావేశము శ్రీ వి. ఆర్. సుబ్బారావుగారి అధ్యక్షతనమొన్న జరిగెను. కొత్తసంవత్సరానికి అధ్యక్షుడుగా ఎన్. శివశంకరశాస్త్రి, కార్యదర్శిగా పై. రామిరెడ్డి, కోశాధిపతిగా ఎన్. వి. ఎన్. సుప్తగార్లు ఎన్నికయారు. (స్వ. వి.)

తిరుపతి మహంతుగారు

శ్రీ నారాయణదాసుజీ వారిని శ్రీ స్వామి హాథీరాంజీ మఠమునకు మహంతుగారుగా మద్రాసు దేవాదాయబోర్డు వారు మొన్నటిరోజున నిర్ధారణచేసిరి. వీరి గురువులైన శ్రీమహంతు ప్రయాగ దాసుజీ వారు రెండు సెలవుక్రింద మరణించిరి. శ్రీ మహంతుగారి మఠమునకు సుమారు కోటి రూపాయిలు నెలగలిగిన ఆస్తులున్నవి.

మద్రాసు రేడియో

గురువారం, డిసెంబరు 11

మదరాసు 2: ఉదయం 7-0 స్వాగతం 7-10 తెలుగులో వార్తలు. 7-20 రికార్డులు. 7-30 ఏ. ఆర్. నాగరాజన్ 8-0 ఇంగ్లీషులో వార్తలు. 8-15 రికార్డులు. 8-30 యస్. దక్షిణామూర్తి ఫిడేలు. 9-0 ముగింపు.

మధ్యాహ్నం: 12-30 తమిళ కార్యక్రమం. 1-0 మహిళామండలి. వివిధదేశాలవింత ఆచారాలు - జపానీయులు. (స్త్రీ-పురుషుల నిర్వచనాలు) 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 రికార్డులు. 2-0 వీణ. 2-5 తెలుగులో వార్తలు. 2-10 వీణ. 2-15 హైస్కూళ్లకు ప్రకృతి పరిశీలన పక్షి రక్షణాలయం. 2-45 రికార్డులు. 3-0 ముగింపు.

సాయంకాలం: 4-0 తమిళకార్యక్రమం 4-30 రికార్డులు 5-0 ముగింపు.

సాయంకాలం: 5-30 కె. రంగనాథం నాగస్వరం. 6-0 ఇంగ్లీషులో వార్తలు. 6-10 సైనిక ప్రకటనలు. 6-20 మళయాళంలో వార్తలు. 6-30 గ్రామస్థులకు కలతనిద్ర - నందూరి సుబ్బారావుగారి పాట, వ్యాఖ్యానం, ఆహారసమస్య. 7-15 తెలుగులో వార్తలు. 7-30 రికార్డులు. 7-45 మనరాష్ట్రీయ సమస్యలు. 8-0 కన్నడ జానపదాలు 8-15 రాగం, తానం పల్లవి. 9-0 ఇంగ్లీషులో వార్తలు. 9-15 ఆటల సమీక్ష. 9-30 రేపటి విశేషాలు. (మదరాసు 1 లో బి. బి. సి. వార్తలు.) 9-40 యస్. నటరాజయ్యర్ 10-0 రికార్డులు. 10-30 ముగింపు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 9:

పేరుసెనగ: (581 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) మెషిన్ (సీల్స్‌టాప్సుతోసహా) విక్టరు (పాతది) "సమ్మరు" రెడి రు. 138, 140-0-0. పేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (సీల్స్‌టాప్సుతో సహా) బజారు "సమ్మర్" రు 290-0-0, 296-0-0 అనుమదం బజారుడెలివరి ఎక్సుపెల్లర్ ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది రు. 345-0-0

కొబ్బరికాయనూనె (39 పౌను గల డబ్బా. రు. 25-0-0, 26-0-0)

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ వెల 68-8-0 పెట్లాబంగారు తులం 104-8-0 మూసబంగారు 103-4-0. నీమ వెండి తులం 100-కి (రెడి) 165-8-0 తులం వెండి 1-కి 1-11-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసెంబరు 8:

మార్చి వాయిదాధరలు

నేటి ప్రారంభం	వెల	35.94
,, ముగింపు	వెల	35.90

టెండరు

33 ములు నేత, చిట్టివలస క్రొత్త గోతములు 1,200 (పన్నెండు వందల) కీ సీల్డు టెండర్లు కావలెను. టెండరుడిపాజిటు రూ 200/-లు.

టెండరు యీ ఆఫీసుకు చేరవలసిన ఆఖరు తేదీ 25-12-1947. ఇతర వివరములకు యీ దిగువ చిరునామాకు వ్రాయుడు:

పామర్రు కోట 5-12-47.

C V. S. CHETTY,
వ్యవసాయపరిశోధనస్థానము,
సూపరింటెండెంటు

నోటీసు

నెల్లూరు డి॥ మునసబు కోర్టులో
I. A. 934/1947. O. S. 739/1947.

వాదులు: 1. నువ్వూరు వెంకటసుబ్బారెడ్డి,
2. ఆ. సుదర్శనమ్మ.

ప్రతివాద్లు: 1. పొన్నలూరు వెంకటసుబ్బమ్మ,
2. మాధవబొట్లు రామచంద్రయ్య,
3. గుంటూ లక్ష్మీనర్సు.

నెల్లూరుతాలూకా యిడిమేపల్లి గ్రామములోని సర్వే నెం 145 రు భూమి గుండా పారుదలయ్యే కాలువలో నుంచి సర్వే నెం 159 రు పడమటి అంచున పారుదలయ్యే కాలువ గుండా వాదులు తమ తాలూకు సర్వే నెం 157, 174, 170, 171, 172, 173 గల భూములకు నీరుపారించుకొనే హక్కును స్థిరపరచుకొనుటకున్ను, యీ నెంబరున ప్రతివాదులు పూడ్చించిన కాలువను త్రవ్వించి పారుదల తీసుకొనుటకు Mandatory Injunction కొరకున్ను వగైరా పరిహారములకు యీ దావా చేసి, సదరు కాలువగుండా నీరు పారించుకొనే యావన్మంది యితరులైతులు తరపున పై 2, 3 ప్రతివాదులను ప్రతినిధులుగా అనుమతింపవలసినదిగా పిటిషన్ దాఖలుచేసుకొన్నందున నోటీసు నిమిత్తము 11-12-47 తేదీన వాయిదా వేయబడివున్నది. ఇందును గురించి ఆక్షేపణ గలవారు సదరు తేదీన ఉదయము 10 గంటలకు యీ కోర్టువారి యెదుట హాజరై తెల్పుకోవచ్చును.

జి. వి. సుబ్రహ్మణ్యం,
బి.ఏ., బి. ఎల్. వాదుల అడ్వకేటు.

సెక్-టైగుర్తుగల
కేసర్ బిలాస్
ఎర్రని అకు జర్దా
మోహినీ జర్దా



మహమ్మద్ ముస్తఫా హుసేనుగారి
సెక్‌టైబ్రాండ్ జర్దా ఫ్యాక్టరీ
141. హౌరా రోడ్డు. హౌరా.

రాజాజి డెబ్బదియవ జన్మదినోత్సవములు

బహిరంగసభ
10-12-47 బుధవారం సా. 6 గంటలకు
బాంక్వెటింగ్ హాల్
మౌంట్ రోడ్డు, మద్రాసు.

ప్రెసిడెంటు:
శ్రీ ఒ. పి. రామస్వామి రెడ్డియార్,
యం.యల్.సి., మద్రాసు ప్రభుత్వప్రధాని.

ప్రారంభకులు:
శ్రీ జె. శివషణ్ముగం పిళ్లై,
మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్.
ఎల్లరూ దయచేయ ప్రార్థితులు.
(కామన్ స్పీకర్ ఏర్పాట్లు చేయబడినవి)

ఉబ్బసం మందు

చిత్రకోట ఉబ్బసం సిద్ధౌషధము (రిజిస్టర్డు) 27-12-47 తేదీ పూర్ణిమ నాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

Kr. Badri Nath Singh,
Shubh Chintak Karyalaya,
CHITRAKOT. Dist. Banda. U.P.

కుష్ఠ * బొల్లి

వగైరా మహమ్మదీయ, వైద్య, నవాయిన్యాయంతక, గ్యారంటీచికిత్స క్యాటలాగు ఉచితం. బి.వి. రెడ్డి ప్రొప్రయిటరు వి. రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గోపాలపురం. కూడు-గోదావరిజిల్లా.

NO LICENCE NEEDED

American MODEL REVOLVERS

PRICES 777-7/- 888-8/- 999-9/-

రివాల్వరులు 9 అంగుళాల పొడవు 15 బొమ్మలు తూకమువకలిగి మిక్కిలి అందముగా చేయబడినవి. ఈ రివాల్వరులు అచ్చమైన అమెరికన్ రివాల్వరులలో పరితూగగలవని ప్రతివారికి దెలియును. 4 అంగుళ పరిమాణములవి 6 గుండ్లు కలిగిన ఆటోమాటిక్ రివాల్వింగు డిస్కులు కలిగియున్నవి. దాని భయంకరధ్వని ఎంత ధైర్యముగల దొంగలనైనా ఘాతుక మృగములనైన పారద్రోలగలదు. ఆత్మరక్షణకు భద్రంకరమైన సాధనము.

వెల నెం. 777	రూ. 7
,, ,, 888 (కొత్తరకము)	రూ. 8
,, ,, 999 (ప్రత్యేక కొత్తరకము)	రూ. 9

ప్రతిదానిలోను గుళ్లు కలవు.

అదనపు గుళ్లు - 4 డజన్లు	రూ. 5
రివాల్వర్ హెడర్ వెల 1 కి	రూ. 5
రివాల్వర్ నూనె పీపా 1 కి	రూ. 1

(తపాలా-బంగీకర్చులు అదనము)

A. C. CORPORATION, SOUTERGANJ, CAWNPORE.

పేరువేరుగా వున్న కవలపిల్లలు



ప్రకాశరావు యువకుడు. అతడు మూర్తిగారి అందమైన కవల పిల్లలలో ఒక అమ్మాయిని వివాహమాడెను.

శాంత భర్తతో ఒకటిరెండు వారములు పుట్టింటికి వెళ్ళెదనని చెప్పెను.

ప్రకాశరావు సరే అనెను. కాని ఆమె లేకుండా ఒంటరిగా వుండలేక వెంటనే బయలుదేరి రావలసినదని ఒక పెద్ద ఉత్తరము వ్రాసెను.



శాంత తల్లి అక్కడకు వచ్చి కొద్ది రోజులు వుండమని జవాబు వ్రాసెను. ఉత్తరము చేరినది తడవుగా బయలుదేరి వెళ్ళెను.

శాంత చిన్న చెల్లెలు బావగారిని హాస్యము చేయ దలచి కవలలకు ఒకే రకము దుస్తులతో తయారు చేసి తన భార్యను తెలుసుకొనుమనెను.

ప్రకాశరావు భార్యకు కాలినన్ టూత్ పేస్టు వాడుట నేర్పెను. దాని మీగడవంటి నురుగు ఆమె దంతములను తెల్లగా మెరియునట్లు చేసెను. అతడు వారి నిద్దరిని చూచునప్పుడు వారు నవ్విరి. వెంటనే తేలికగా తెల్లని దంతములను బట్టి తెలిసికొనెను.

KOLYNOS

కాలినన్—ఖర్చు తక్కువ—మీ టూత్ బ్రష్‌నకు సగము మాత్రము అవసరము.



సోల్ ... మెసర్సు ... కంపెనీ లిమిటెడ్., బొంబాయి, కలకత్తా, మద్రాసు.